మీ సమస్యను

మీడియాకు చెప్పాలని ఉందా?

M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com

సంప్రదించండి



# మనం

జనంకోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి

ఉత్తరాంధ్ర జిల్లాలు

10 మంగళవారం ఫిబ్రవరి 2026 పేజిలు:8


# ఎమ్మెల్యే గంటా కలిసిన సింహాచలం ఈఓ వెంకట్రావు



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 9:** శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం సింహాచలం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జె.వెంకట్రావు, సోమవారం భీమిలి నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.?ఈ సందర్భంగా నూతన ఈఓకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. బాధ్యతాయుతమైన ఈ పదవిలో స్వామివారి సేవ చేస్తూ, ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఏప్రిల్ 20న జరగనున్న స్వామివారి చందనోత్సవం అత్యంత కీలకమైనదని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సింహాచల క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగానే కాకుండా, పర్యాటకంగా కూడా తీర్చిదిద్దేందుకు నిర్దిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.?భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు, రవాణా, పారిశుధ్యం మరియు తాగునీటి సౌకర్యాల విషయంలో ఎక్కడా లోటు రాకుండా చూడాలని , క్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.?ఈఓ జె. వెంకట్రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనలను పరిగణనలోకి తీసుకుని, అందరి సహకారంతో దేవస్థాన ప్రతిష్టను మరింత పెంచేలా, భక్తుల సౌకర్యార్థం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.? ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు మంత్రోచ్చారణలతో ఎమ్మెల్యేకి ఆశీర్వచనాలు అందించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ తిరుమలేశ్వరరావు, ప్రధానఅర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ వైభవం దిశగా విశాఖ ఉక్కు

## - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 09 :** గత కొన్నేళ్లుగా ఉత్పత్తిలో కుంటుబడి నష్టాల బాట పట్టిన విశాఖ ఉక్కు కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ, సంస్థ ఉద్యోగుల కృషి, పట్టుదలతో లాభాల బాట పట్టిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది కేవలం నలభై ఐదు శాతం ఉత్పత్తి సామర్థ్యంతో కుంటుబడిన ఈ పరిశ్రమ ఈ వార్షిక సంవత్సరం ద్వితీయార్ధంలో రికార్డు స్థాయిలో 94 శాతం ఉత్పత్తి సామర్థ్యంతో దూసుకుపోతుందన్నారు. 2024-25 రెండవ త్రైమాసికంలో 9,215 టన్నులుగా ఉన్న రోజువారీ హాట్ మెటల్ ఉత్పత్తి

2 లో

# సేంద్రియ సాగు.. లాభాలు బాగు

- ♦విషాదం నుంచి విజయం వైపు:
- ♦సేంద్రియ వ్యవసాయ సాగులో వెలుగులు నింపుతున్న జ్యోతి
- ♦ప్రకృతి సేద్యంతో జ్యోతి అద్భుత ప్రస్థానం
- ♦ఆరోగ్యమే ఆయుధంగా మార్చుకున్న ఆదర్శ మహిళా రైతు



**అనకాపల్లి మనం బ్యూరో :** కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించారు ఓ మహిళ రైతు. ఎన్నో ఒడిదుడుకులు ఎన్నో ఆటంకాల నడుమ పైనుంచి



దేశ దేశాల్లో తన పేరు ప్రస్తావించే విధంగా ఎదగడం మన ఆంధ్రప్రదేశ్ మహిళా రైతులకు గర్వకారణం అనక తప్పదు. నెలనెలా వేలకు వేలు జీతం అందే ఉద్యోగాన్ని విడిచిపెట్టి తన ఆరోగ్యంతో పాటు పదిమంది ఆరోగ్యాన్ని కాపాడే దిశగా సేంద్రీయ వ్యవసాయ సాగు చేపట్టి నేడు ఏడు దేశాల ప్రతినిధులు ప్రశంసించే స్థాయికి ఎదగడం అది మన ఆంధ్రప్రదేశ్ ఆడబిడ్డ కావడం మన గర్వ కారణంగా చెప్పొచ్చు.అనకాపల్లి జిల్లా సంతపల్లి గ్రామానికి చెందిన బొబ్బిలి జ్యోతి ప్రస్థానం ఎందరో యువతకు స్ఫూర్తిదాయకం, చదువు ముగించుకుని విజయవాడలో సిన్నెట్ టెక్నాలజీ అను సాఫ్ట్ వేర్ కంపెనీలో హెచ్‌ఆర్ ప్రొఫెషనల్గా స్థిరపడిన ఆమె, గర్భధారణ సమయంలో ఆరోగ్య కారణాల దృష్ట్యా తిరిగి తన గ్రామానికి చేరుకోవాల్సి వచ్చింది. గర్భవతిగా ఉన్న సమయంలో తన బిడ్డ సరైన బరువు పెరగకపోవడంతో, మనం తినే



ఆహారంలోని నాణ్యత పోషకాల గురించి ఆమె తీవ్రంగా ఆలోచించారు. రసాయనాలతో పండించే పంటల వల్ల కలిగే నష్టాలను గమనించి, తన కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో రసాయన రహిత వ్యవసాయం వైపు అడుగులు వేశారు. మొదట్లో దిగుబడి తగ్గుతుందేమోనన్న భయంతో తన మామ అడ్డుచెప్పినప్పటికీ, రైతు

2 లో

# దొంగతనం కేసు చేదించిన కాశీబుగ్గ పోలీసులు

## 2.80 లక్షల నగదు, బంగారు వస్తువులు స్వాధీనం



**శ్రీకాకుళం జిల్లా మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి** కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన దొంగతనం కేసును పోలీసులు సమర్ధవంతంగా ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగి లించిన నగదు బంగారు వస్తువులను పూర్తిగా స్వాధీనం చేసుకున్నట్లు కాశీబుగ్గ డీఎస్పీ షేక్ సహేబజ్ అహ్మద్ తెలిపారు.ఈ కేసుకు సంబంధించి క్రైమ్ నెంబర్: 21/2026, సెక్షన్లు 333, 123, 305(a) బి ఎం ఎస్ కింద కేసు నమోదు చేయబడింది. ఈ నేరం 2026

2 లో

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 105 ఫిర్యాదులు


**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ .శంఖబ్రత భాగ్చి, ప్రత్యక్షముగా తన కార్యాలయం నందు ఉండి, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్హెలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 105 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు కమిషనర్ గారికి అందజేసినారు. సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన



ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అధికారులు తపనతో పని చేయాలి

## కలెక్టర్ ఎం.ఎన్ హరేందిర ప్రసాద్




(విశాఖపట్నం మనం ఉత్తరంలో ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి)

2 లో

# ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి




**టెక్కలి ఫిబ్రవరి 08 మనం న్యూస్ :** లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు అన్నారు. ఆదివారం టెక్కలి సిఐటియు కార్యాలయంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబరు కోడ్‌లు 21-11-2025 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి, ఇంత వరకు ఉన్న 29కార్మిక చట్టాలను రద్దు చేశారు. కేరళ రాష్ట్రం మినహా మిగతా రాష్ట్రాల వాళ్ళందరూ లేబర్ కోడ్స్ అమలు చేసేందుకు సిద్ధ పడ్డారు. బిజెపి అధికారంకు వచ్చిన తర్వాత వరుసుగా లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లును, విత్తనాల సవరణ బిల్లు, ఆమోదింపు చేశారు దీనిని వ్యతిరేకిస్తూ అన్ని ట్రేడ్ యూనియన్లు రైస్ సంఘాలు కార్మిక సంఘాలు ఈ సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగింది. దేశంలో కార్పొరేట్లు ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోడ్సును అమల్లోకి తీసుకొచ్చి, కార్మిక వర్గాన్ని మరింత దోచు కోవడానికి సిద్ధపడ్డారు ఇంత వరకు కార్మికులకు ఉన్న హక్కులన్నీ తొలిగిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 8గంటల పని విధానాన్ని ఉంటే 12 గంటలకి మార్చారు, పదిమంది కార్మికులు కలిస్తే యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వాళ్ళం, ఇప్పుడు వందమంది ఉంటే గాని యూనియన్ రిజిస్ట్రేషన్ అవ్వదు. పరిశ్రమలు తెరవాలన్నా మూసేయాలన్నా యాజమాన్లకి సర్వ హక్కులు ఇచ్చేశారు ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, కనీస వేతనం ఇటువంటి సదుపాయాలు లేకుండా చేసారు. లేబర్ కోడ్సు వల్ల కాంట్రాక్ట్ కార్మికులకు ఉన్న హక్కులు హరించేశారు. కార్మికుల కోసం సంక్షేమ బోర్డులు ఉన్న ఆ బోర్డులన్నీ రద్దు చేశారు. ఫిబ్రవరి 12 ఉదయం 9 గంటలకు టెక్కలి పాత బస్సుస్టాండు నుండి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు ప్రదర్శన నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. సమావేశంలో భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు దవళ లక్ష్మీనారాయణ ,బి.మల్లయ్య, గ్రానైట్ కార్మిక సంఘం నాయకుడు కె.గణేష్, దుర్గా ప్రసాద్, అంగన్వాడీ బి.రవణమ్మ, నిర్మల, రోల్. శ్రీదేవి, ఆశావర్కర్లు అన్నెపు సత్యవతి ,కమల, లక్ష్మి,డి.ధనలక్షి, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బగాది వాసు దేవరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గురూజీ అవార్డుతో సత్కారం



**రాజవొమ్మంగి ఫిబ్రవరి 8 మనం రిపోర్టర్:** రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీఅల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మిరియాల కొండబాబు ఉత్తమ గురూజీ అవార్డ్‌ను అందుకున్నారు. ఈమేరకు ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వడ్డాది చోడవరంలో జరిగిన 8వ జాతీయ స్థాయి చిత్రకళా వారోత్సవాల్లో చోడవరం చిత్ర కళా నిలయం ముఖ్య అతిధి చోడవరం సబ్ రిజిస్ట్రేషన్ అధికారి గీతాలక్ష్మి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు, దుశ్శాలువాతో సత్కరించి మెమెంటో అందించారని చెప్పారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం ,శ్రీకాకుళం, హైదరాబాద్, గవరవరం, చెన్నై, నంద్యాల, మచిలీ పట్నం, రాజవొమ్మంగి (పోలవరం జిల్లా )తదితర ప్రాంతాలకు చెందిన ఎందరో చిత్రకారులు పాల్గొన్నారని తెలిపారు.అవార్డు ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ ఆదిలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, తోటి ఉపాధ్యాయులు ఆయనకి అభినందనలు తెలియజేశారు.

## భక్తుల సౌకర్యాలే మా ప్రథమ ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**
సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానానికి విచ్చేసే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ఆలయ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని దేవస్థాన కార్యనిర్వహణాధికారి జె.

# సేంద్రియ సాగు.. లాభాలు బాగు

(మొదటిపేజి తరువాయి)

సాధికార సంస్థ వారి అధ్వర్యంలో సంతపల్లి నిర్వహించిన అవగాహన సదస్సుల ద్వారా ఆమె ప్రకృతి వ్యవసాయంపై గట్టి నమ్మకాన్ని పెంచుకున్నారు.

**పట్టుదలతోడై రైతు శాస్త్రవేత్తగా సరికొత్త అవతారం**

ఆమె తన వ్యవసాయాన్ని కేవలం ఒక అలవాటుగా కాకుండా, ఒక విజ్ఞాన శాస్త్రంగా భావించారు. 2020లో కేవలం 0.10 ఎకరంలో ప్రారంభించిన ప్రయోగం, నేడు ఆమెను ఒక "రైతు శాస్త్రవేత్త"గా నిలబెట్టింది. ఆగస్టు 2024లో ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీలో మెంటార్ గా బాధ్యతలు చేపట్టారు ఆమె, తన పొలాన్ని ఒక అభ్యాస ప్రయోగశాలగా మార్చుకున్నారు. ప్రతి పెట్టుబడిని, సాగు ఖర్చును మరియు నేల ఆరోగ్యాన్ని నిశితంగా రికార్డు చేస్తూ, ప్రకృతి వనరులైన జీవామృతం, బీజామృతం మరియు మల్చింగ్ పద్ధతులను సమర్థవంతంగా అమలు చేశారు. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో పురుగుల ఉధృతి తగ్గడమే కాకుండా, నేల సారం కూడా గణనీయంగా పెరిగింది.

**ఆదాయం మరియు సాగులో అద్భుత విజయాలు**

ప్రకృతి వ్యవసాయం జ్యోతి కుటుంబ ఆర్థిక పరిస్థితిని సమూలంగా మార్చివేసింది. ఒకప్పుడు అనిశ్చితమైన లాభాలతో ఉన్న వారి వ్యవసాయం, ఇప్పుడు స్థిరమైన మరియు లాభదాయకమైన వ్యవస్థగా రూపాంతరం చెందింది. ఆమె వార్షిక ఆదాయం గతంలో ?63,700 ఉండగా, ఇప్పుడు అది ?2,00,540కి పెరిగింది. ఆశ్చర్యకరంగా సాగు ఖర్చులు 42 శాతం నుంచి 12 శాతానికి పడిపోయాయి. నీటి పొదుపు విషయంలోనూ ఆమె విజయం సాధించారు; గతంలో 40 సార్లు తడులు అందించాల్సి రాగా, భూసారం మెరుగుపడటం వల్ల ఇప్పుడు కేవలం 15 సార్లు మాత్రమే అవసరమవుతోంది. కేవలం ఒకే రకమైన పంటకు పరిమితం కాకుండా, 42 రకాలకు పైగా పంటలను పండిస్తూ వైవిధ్యాన్ని చాటారు.

**వినూత్న నమూనాలతో సుస్థిర ఆర్థిక ప్రగతి**

ఆమె అనుసరించిన ఏ గ్రేడ్ మరియు ఏటీఎం నమూనాలు ఆమె విజయంలో కీలక పాత్ర పోషించాయి, ఒక ఎకరంలో కొబ్బరిని ప్రధాన పంటగా పండించారు. బొప్పాయి, అరటి, నిమ్మ మామిడి, జామ వంటి పండ్ల పంటలతో పాటు, వంకాయ, మిరప, టమోటా, బీన్స్, బెండ, అలచంద మొక్కజొన్న మరియు బంతి పువ్వు వంటి కూరగాయల కోసం ఒక ప్రత్యేక బ్లాక్లలో పంటలు పండిస్తూ భూమిని విస్తృతంగా వినియోగించుకున్నారు. అలాగే 0.20 ఎకరంలో 'ఎనీ టైమ్ మనీ' నమూనా ద్వారా నిరంతరం ఆదాయాన్నిచ్చే 25 రకాల ఆకుకూరలు, కూరగాయలు మరియు దుంపలను సాగు చేస్తూ కుటుంబ పోషణకు ఎటువంటి లోటు లేకుండా చేసుకున్నారు. "ప్రకృతి వ్యవసాయం నా నేలను పునరుజ్జీవింపజేయడమే కాకుండా, నాకు ఆర్థిక స్థిరత్వాన్ని ఇచ్చింది" అని జ్యోతి సగర్వంగా చెబుతున్నారు. నేడు ఆమె తన అనుభవాలను తోటి రైతులతో పంచుకుంటూ గ్రామాల్లో మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు.జ్యోతి కృషి కేవలం అనకాపల్లి జిల్లా సంతపల్లికి మాత్రమే పరిమితం కాలేదు. ఆమె అవలంబిస్తున్న వినూత్న వ్యవసాయ పద్ధతులను గుర్తించిన రైతు సాధికార సంస్థ ఆమె అనుభవాలను అంతర్జాతీయ స్థాయిలో పంచుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా యూరప్ దేశాలతో పాటు మొత్తం 7 దేశాల్లో తనఅనుభవాలను ద్వారా రైతులకు దిశానిర్దేశం చేయడానికి జ్యోతి ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం.

## సింహాచలం దేవస్థానం అభివృద్ధి , చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**
సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థాన అభివృద్ధి పనులు మరియు ఏప్రిల్ 20న జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన 'చందనోత్సవం' ఏర్పాట్లపై ఆలయ ఉద్యోగులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో , ఇంజనీరింగ్ అధికారులు, సహాయ కార్యనిర్వహణాధికారులు మరియు పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.సమావేశం ప్రారంభంలో తొలుత ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు.అభివృద్ధి పనులు ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ 20న జరిగే చందనోత్సవానికి లక్షలాదిగా తరలివచ్చే భక్తుల కోసం క్యూ లైన్ల ఏర్పాటు, చలవ పందిళ్ళు, తాత్కాలిక షెడ్ల నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చించారు. భక్తులకు ఎండ, వాన తగలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.?అనంతరం వివిధ విభాగాల (సెక్షన్ల) 7లో

# పూర్వ వైభవం దిశగా విశాఖ ఉక్కు

(మొదటిపేజి తరువాయి)

ప్రస్తుతం రెట్టింపై 19401 టన్నులకు చేరుకుందని తెలియజేశారు. కేంద్ర ఆర్థిక సాయం, రాష్ట్రప్రభుత్వ సహకారంతో ఈ ప్రగతి సాధ్యమైందని తెలిపారు. ఈ ఏడాది జనవరి నెలలో రూ.54కోట్ల లాభాలను అర్జించటం శుభ సంకేతమని మంత్రి అన్నారు. నష్టాల ఊభిలో ఉన్న "ఆంధ్రుల హక్కు"ను కాపాడి, తిరిగి లాభాల భాట పట్టించటంలో కీల కంగా వ్యవహారించిన ప్రతిఒక్కరికి ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధిగా ఈ ప్రాంత ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ పురోగతిని కొన సాగిస్తే పారిశ్రామిక రంగంలో విశాఖ ఉక్కు మళ్ళీ పూర్వవైభవం సాధించటం ఖాయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ప్రకటనలో తెలియజేశారు.

# దొంగతనం కేసు ఛేదించిన కాశీబుగ్గ పోలీసులు

(మొదటిపేజి తరువాయి)

ఫిబ్రవరి 7న మధ్యాహ్నం 2.30 గంటలకు జరగగా, 2026 ఫిబ్రవరి 8 ఉదయం 6.00 గంటలకు ఫిర్యాదు అందింది.ఈ కేసులో దొంగతనానికి గురైన ఆస్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి: నగదు రూ.2,50, 000/-బంగారు వస్తువులు (3 ముక్కల పుడకలు, ఒక చెవి దిద్దు) కాగామొత్తం విలువ సుమారు రూ.2,80, 000/ సంఘటనపై ఫిర్యాదు అందడంతో పోలీసుల వేగవంతమైన దర్యాప్తు ఫలితంగా, పై పేర్కొన్న నగదు మరియు బంగారు వస్తువులను పూర్తిగా రికవరీ చేయడం జరిగిందన్నారు.రికవరీ చేసిన ఆస్తి మొత్తం విలువ కూడా సుమారు రూ.2,80,000/- .ఈ కేసులో నిందితుడిగా ఏ 1: ముండి గణేష్ ఏ అత్తె నాగరాజు,(22),శాననం గ్రామం, పలాస మండలంకు చెందిన వ్యక్తి నీ 2026 ఫిబ్రవరి 8నన అరెస్ట్ చేసినట్లు తెలిపారు.దొంగతనం జరిగిన అనంతరం నిందితుడిని గుర్తించి, అతని నివాస గ్రామంలో పోలీసులు అరెస్ట్ చేశారు. దర్యాప్తులో భాగంగా, ఏ 1, సీఐసీఎల్-1 పరస్పరం స్నేహితులుగా ఉండి, డబ్బు అవసరాల నిమిత్తం సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో, ఏ1, సిఐసిఎల్-1 మరియు సిఐసి ఎల్-1 తమ్ముడు సిఐసి ఎల్-2 కలిసి దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడైంది.వీధిలో ఒంటరిగా ఉన్న మహిళను గుర్తించిన పిఐసిఎల్-1, ఆమెకు కూల్ డ్రింక్‌లో మత్తు మాత్రలు కలిపి త్రాగించి, ఆమె మత్తులోకి వెళ్లిన తరువాత, ఇంట్లోని చిన్న స్టీల్ పెట్టె నుండి రూ.2,50, 000/- నగదు మరియు అర తులం బంగారు వస్తువులు (3 ముక్కల పుడకలు, ఒక చెవి దిద్దు) దొంగిలించినట్లు విచారణలో తేలింది. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి దొంగిలించిన సొత్తును రికవరీ చేసి, కోర్టులో హాజరుపర్చడం జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రజలు తమ ఆస్తుల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియ జేయాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.ప్రతిభకు ప్రశంస.పై కేసును చాకచక్యంగా కాశీబుగ్గ డిఎస్పి షేక్ షాహబాజ్ అహ్మద్ పర్యవేక్షణలో కాశీబుగ్గ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ని రామకృష్ణ వారి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అధికారులు తపనతో పని చేయాలి

(మొదటిపేజి తరువాయి)

కలెక్టర్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్‌లో భాగంగా అధికారులను పొలం అంశాలపై జిల్లా కలెక్టర్ ఎం.ఎస్ నరేంద్ర ప్రసాద్ సూచించారు.వినతులు బియాండ్ ఎస్.ఎల్.ఎ.(సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్ టైమ్ లైన్)కి వెళ్లడానికి వీల్లేదనీ, పట్టణాభివృద్ధి శాఖకు వచ్చే వినతులను నింబంధనలకు అనుగుణంగా పరిష్కరించటం లేదనీ,టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగు పడాలనీ,25 శాతం కంటే ఎక్కువ పెండింగ్ ఉన్న అధికారులకు మెమోలు ఇవ్వండన్నారు.ప్రజా వినతుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శి స్తున్న టీపీవో-6 కి ఛార్జ్ మెమో ఇవ్వండనీ,టౌన్ ప్లానింగ్ పని తీరును ఒక నెల సూక్ష్మంగా పరిశీలిస్తా.. అప్పటికి తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవనీ,ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలనీ, ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండా క్షేత్రస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం చూపాలనీ, ప్రొసీజరల్ లాప్స్ లేకుండా జాగ్రత్త వహించాలనీ సూచించారు,ఆయనతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించిన జేసీ గొబ్బిళ్ల విద్యాధరి, ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, అడిషనల్ కమిషనర్ సత్యవేణి, హాజరైన వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# చెట్టుపల్లిలో గౌరీ పరమేశ్వర నిమజ్జనోత్సవం





**నర్సీపట్నం మనం ప్రతినిధి:** నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలలో చివరి రోజు గౌరీ పరమేశ్వరులకు పసుపు కుంకుమలతో మేళ తాళాలతో గ్రామంలో ఉన్నటువంటి మహిళలందరూ ప్రతి ఇంటి నుండి పిండి వంటలు తయారు చేసుకుని వచ్చి సారే సమర్పిస్తారని గ్రామంలో ఉన్నటువంటి యువత ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ గౌరీ పరమేశ్వరులను పురవీధులలో గ్రామ పెద్దలు మరియు కూటమి నాయకుల సమక్షంలో నర్సీపట్నం గ్రామీణ ఎస్సై రాజారావు పర్యవేక్షణలో భారీ బందోబస్తు నడుమ ఊరేగింపు జరిగిందని ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హాల్ వద్ద భరతనాట్య కార్య క్రమం విశాఖపట్నం కళాకారుల ఏర్పాటు చేయబడిందని మూడు రోజులపాటు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన డీఎస్పీ శ్రీనివాస రావు కి సిఐ రేవతమ్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ గౌరీ పరమేశ్వర ఉత్సవకమిటీ తరఫున కమ్యూనిటీ హాలు వద్ద ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాజారావు దంపతులకు సన్మానం చేయడం జరిగిందని ఉత్సవాలకు సహకరించినటువంటి శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడుకి గ్రామంలో పనిచేస్తున్నటువంటి అన్ని శాఖల ఉద్యోగస్తులకు మహిళా సంఘాల వారికి, భవన నిర్మాణ సంఘం వారికి, ఆటో ట్రాక్టర్స్ యూనియన్ వ్యాపారస్తులకు దేశ విదేశాలలో వేరే రాష్ట్రాలలో పని చేస్తున్నటువంటి ఉద్యోగస్తులు అందరికీ గౌరీ పరమేశ్వర ఉత్సవ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉమ్మడి విశాఖ జిల్లా గ్రామీణ ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, గ్రామ సర్పంచ్ గజాల నాగరత్నం సూరిబాబు, వైస్ ఎంపీపీ రత్నం రమణ, మోపాడ సత్య ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడు పసుపులేటి అప్పల నాయుడు, కాకినాడ జనసేన నాయకులు అప్పికొండ గోవింద్, మోపాడ రాజేష్, మోపాడ సోమేష్, కలిమి సత్తిబాబు, ఎర్ర ఈశ్వరరావు, ఉగ్గిన రమణ, గజాల నానాజీ, వడ్డీ శ్రీను, కలిమి శ్రీను, వల్లూరి నాగేశ్వరరావు, కరణం రాం బాబు, మోపాడ శ్రీను, అప్పి కొండ రాజు, మట్ట సతీష్, పచ్చికారి ఈశ్వరరావు, వసంత నాగే శ్వరరావు, నాగులపల్లి గోవింద్, ఊడి వెంకట గణేష్, ఎన్నం రామచంద్ర, మోపాడు చిరంజీవి, షేక్ జిలాని, రెలి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం శెట్టి పాపారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు, సిఐటియు నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాటు సారా తో ఒకరు అరెస్ట్



**మనం న్యూస్ నరసన్నపేట :** నాటు సారాతో ఒకరు అరెస్టు చేసినట్లుగా నరసన్నపేట ఎస్సై బలివాడ గణేష్ తెలిపారు. గురువారం నరసన్నపేట దగ్గర మడపం టోల్గేట్ వద్ద ఒకరు అనుమానస్పదంగా కనబడటం వల్ల తనిఖీలు నిర్వహించగా ఆయన దగ్గర రెండు లీటర్ల నాటు సారా దొరికింది. ఆయన ఒడిస్సా కు చెందిన బీమా బుయన్ అనే వ్యక్తి విజయవాడకు తీసుకు వెళ్తున్నట్టుగా చెప్పగా ఆయన్ని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

# ఏవియన్ ఇన్ఫ్లుయెంజాను పూర్తిగా నియంత్రణలోకి తీసుకొస్తున్నాం

♦ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

♦రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**టెక్కలి , ఫిబ్రవరి 09: మనం న్యూస్ :** రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా సోడమ్ మండలం, అమ్మగారిపల్లి, పుట్టవారిపల్లి గ్రామాల్లో గుర్తించిన ఏవియన్ ఇన్ఫ్లుయెంజా (పక్షి ఫ్లూ) కేసులపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. చీ×ఝూాణ, భోపాల్ ప్రయోగశాల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా భారత ప్రభుత్వ పశు సంవర్ధక & డెయిరీయింగ్ శాఖ (ణూాఎణ) ద్వారా ఫిబ్రవరి 8న వ్యాధి నిర్ధారణ జరిగినట్లు ఆయన వెల్లడించారు. నిర్ధారణ వెలువడిన వెంటనే ప్రభావిత ప్రాంతాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ను మోహరించి, నిర్ణీత ప్రామాణిక కార్యాచరణ విధానాల ప్రకారం కట్టుదిట్టమైన కల్లింగ్ (తొలగింపు) చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రక్రియ జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో పశుసంవర్ధక, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు. వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రభావిత ప్రాంతాల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో కూడా పర్యవేక్షణను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. చిత్తూరు జిల్లా కర్వేటినగరం మండలంలో పక్షుల అకస్మాత్తు మరణాల సమాచారం మేరకు క్షేత్రస్థాయిలో పశువైద్య బృందాలు పరిశీలనలు నిర్వహించి, నమూనాలను పరీక్షల కోసం NIHSAD, భోపాల్‌కు పంపినట్లు చెప్పారు. సంబంధిత రైతులకు అవసరమైన బయో సెక్యూరిటీ, ముందస్తు జాగ్రత్త చర్యలపై స్పష్టమైన సూచనలు అందించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఆదివారం రెండు పొలాలలో కల్లింగ్ ప్రక్రియ పూర్తయిందని మంత్రి తెలిపారు. ఈ రెండు ప్రాంతాల్లో భారత ప్రభుత్వం ద్వారా వ్యాధి నిర్ధారణ జరిగినట్లు వెల్లడించారు. సోడమ్ మండలం నుంచి ఒకటి, కర్వేటినగరం మండలం నుంచి మరో ఒకటి చొప్పున మొత్తం రెండు అదనపు నమూనాలను పరీక్షల కోసం NIH-SAD, భోపాల్ ప్రయోగశాలకు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయా నమూనాల పరీక్షా ఫలితాల కోసం అధికారులు వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు ఆదివారం కర్వేటినగరం ప్రాంతంలోని పొలాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, సిబ్బందికి మరియు రైతులకు వ్యాధి నియంత్రణకు సంబంధించి పాటించాల్సిన ప్రోటోకాల్‌లు, బయోసెక్యూరిటీ చర్యలపై స్పష్టమైన మార్గనిర్దేశం చేశారని మంత్రి తెలిపారు.ప్రజలు ఎలాంటి భయం లేదా అపోహలకు లోనవ్వాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. ఏవియన్ ఇన్ఫ్లుయెంజా అనేది పక్షులకు మాత్రమే సంబంధించిన వ్యాధి అని, సరైన విధంగా వండిన కోడి మాంసం మరియు గుడ్ల వినియోగం పూర్తిగా సురక్షితమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అవసరమైన అన్ని నివారణ, నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలు చేస్తోందని తెలిపారు. కోడి పెంపకదారులు బయోసెక్యూరిటీ చర్యలను కఠినంగా పాటించాలని, పక్షుల్లో ఏవైనా అసాధారణ మరణాలు గమనించిన వెంటనే సమీప పశువైద్య అధికారులకు తక్షణమే సమాచారం అందించాలని మంత్రి సూచించారు. వ్యాధిని సమర్ధవంతంగా నియంత్రించేందుకు కోడి పెంపకదారులు, సాధారణ ప్రజలు పశుసంవర్ధక శాఖకు పూర్తి సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.




# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

♦అనకాపల్లి జిల్లాలో 'స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్' చేపట్టాలి.

♦జనవరి నెలలో జిల్లాలో 34 మరణాలు

♦అత్యధిక ఉండటంపై ఎస్పీ తీవ్ర అసహనం.

♦హెల్మెట్ లేని ప్రయాణం వల్లే 10 మంది మృతి

♦నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు?

♦హైవే మొబైల్ సిబ్బందికి అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు దిశానిర్దేశం.



**అనకాపల్లి మనంబ్యూరో ఫిబ్రవరి 09:** అనకాపల్లి జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 9 హైవే మొబైల్ బృందాల సిబ్బందితో (సుమారు 40 మంది) ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

?గత నెల (జనవరి 2026) గణాంకాలను విశ్లేషించగా, జిల్లాలో పరిస్థితి తీవ్రంగా ఉందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు:?జనవరిలో మొత్తం 62 ప్రమాదాలు జరగ్గా, 34 మంది ప్రాణాలు కోల్పోయారు.

మరణాల సంఖ్య ఎక్కువ కావడంతో ఎస్పీ కార్యాలయం తీవ్రంగా స్పందించింది.చనిపోయిన వారిలో 10 మంది కేవలం హెల్మెట్ ధరించకపోవడం వల్లే మృతి చెందడం బాధాకరమని వారు తెలిపారు.2025 డేటా ప్రకారం.. 18 నుండి 60 ఏళ్ల లోపు పురుషులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు.

**నేషనల్ హైవేలపై ప్రత్యేక నిఘా:** జిల్లా గుండా వెళ్లే 94 కిలోమీటర్ల నేషనల్ హైవే-16 పై అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించారు. ఈ మేరకు హైవే మొబైల్ సిబ్బందికి ఈ క్రింది ఆదేశాలు జారీ చేశారు:డేంజర్ టైమింగ్స్: గణాంకాల ప్రకారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 వరకు, మరియు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ సమయంలో పోలీసులు రోడ్లపై విజిబుల్‌గా ఉండి, హెచ్చరికల ప్లేకార్డులను ప్రదర్శించి, తనిఖీలు చేపట్టాలి.స్టాప్, వాష్ & గో: రాత్రి సమయాల్లో భారీ వాహన డ్రైవర్ల నిద్రమత్తు వదిలించేందుకు 'స్టాప్, వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని అమలు చేయాలి.

**బ్లాక్ స్పాట్స్:** ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద మర్రిపాలెం, వేంపాడు చెక్ పోస్టుల వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి.

**అక్రమ మీడియన్ కటింగ్స్:** హైవేలపై నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మీడియన్ కటింగ్స్ ద్వారా గ్రామస్తులు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

**కఠినంగా ట్రాఫిక్ నిబంధనల అమలు:** హెల్మెట్ లేని ప్రయాణం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్ మరియు రాంగ్ పార్కింగ్ చేసే వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. అలాగే, హైవే పక్కన ఉన్న దాబాలు, హోటళ్ల వద్ద వాహ నాలను కేటాయించిన బే ఏరియా లోనే పార్కింగ్ చేసేలా యజ మానులను అప్రమత్తం చేయాల

3లో

# విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుటకే యూరేకా సైన్స్ ఎక్స్పో




**టెక్కలి ఫిబ్రవరి 09 మనం న్యూస్ :** విద్యార్థులలో సృజనా త్మకతను, నైపుణ్యాభివృద్ధి, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుటకు గాను జనవిజ్ఞానవేదిక సంస్థ వారు యురేఖా సైన్సు ఎక్స్ ఫో -2026పేరున రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రయోగాల పోటీలు "ఇన్నోవేషన్ టెక్నాలజీ", "పర్యావరణము - వ్యవసాయ రంగము", "అపోహలు -శాస్త్రీయ వివరణ" అనే అంశాలపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యురేఖా సైన్సు ఎక్స్ ఫో-2026 గోడపత్రికను సోమవారం ఉదయం జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి కుప్పిలి.కామేశ్వరరావు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల దండు గోపాలపురంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట.గంగన్న చేతుల మీదుగా ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక పిల్లలలో సైన్స్ పట్ల అభిలాష పెంపొందించడానికి చెకుముకి పత్రికను నడపడమే వివిధ కార్యక్రమాలను చేపడుతుందని ఈ యురేకా సైన్స్ ఎక్స్పో కార్యక్రమము వలన పిల్లలు మరింత చురుకుగా ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, లక్ష్మన్నాయుడు, కె.శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలపై వినతి



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 9 :** ఆనందపురం మండలం ఆనందపురం గ్రామంలో 24 కాలనీ లో ఉన్న సమస్యల పైన భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. గత 20 సంవత్సరాలుగా ఆనందపురం గ్రామ పంచాయతీ 24 కాలనీలో సిసి రోడ్లు సైడ్ కాలువలు ప్రధానమైన సమస్యగా మారాయని దాంతోపాటు గతంలో 24 కాలనీ దగ్గర ఒక వాటర్ ట్యాంక్ కి అనుసంధానంగా ఒక బిల్డింగ్ నిర్మించారని ఇప్పుడు ఆ బిల్డింగ్ పురాతనైపోయి బిల్డింగ్ కూలిపోయే పరిస్థితి వచ్చిందని స్థానికులు వివరించారు.ఆ కాలనీలో నివసిస్తున్న చిన్నపిల్లలు ఆడుకుంటూ ఆ బిల్డింగ్ లోపల వెళ్లడం జరుగుతుందని దానివల్ల ప్రమాదం ఎప్పుడైనా జరగొచ్చని అక్కడ ఉన్న కాలనీ వాసులు భయపడుతున్నారని ఆ భవనం కూల్చివేసి ఆ ప్లేస్ లో కమ్యూనిటీ బిల్డింగ్ ఏర్పాటు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆనందపురం గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా చాలా మంది మహిళలు చిన్న వయసు లోనూ భర్తలను కోల్పోయి ఇద్దరు ముగ్గురు పిల్లలతో జీవిస్తు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని వాళ్లకి అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున వితంతు పెన్షన్ మంజూరు చేయాలని ఆనందపురం గ్రామ జనసేన పార్టీ కుప్ప రామలక్ష్మి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెంటనే స్పందించి సమస్యలను త్వ రలోనే పరిష్కరిస్తామని హామీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి. విశాఖ జిల్లా జైయాత యువసేన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ముడసల శ్రీను,జనసేన పార్టీ కార్యకర్తలు కుప్ప అప్పారావు, చుక్క రాజు,కుప్ప ఆనంద్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి లేని సమాజమే లక్ష్యం

## పాడేరులో భారీ అవగాహన ర్యాలీ




**అల్లూరి జిల్లా పాడేరు మనం న్యూస్ ఫిబ్రవరి 09 :**వెట్టి చాకిరి కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం అమలులోకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో సోమవారం ఘనంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.జిల్లా కార్మిక శాఖ ఇన్చార్జ్ అధికారి ఎస్. గోవిందు ఆధ్వర్యంలో పాడేరు పాత బస్ స్టాండ్ నుంచి ఐటిడిఎ కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వెట్టి చాకిరి నిర్మూలనపై నినాదాలు చేస్తూ, ప్లకార్డులతో ప్రజలకు అవగాహన కల్పించారు. పాత బస్ స్టాండ్ వద్ద ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ సుమారు 250 మంది పాఠశాల, కళాశాల విద్యార్థులు 'మానవహారం'గా ఏర్పడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ డైరెక్టర్ కిళ్లి వెంకట రమేష్ నాయుడు మాట్లాడుతూ.. వెట్టి చాకిరి అనేది సమాజానికి పట్టిన చీడ పురుగు అని, దానిని నిర్మూలించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. 50 ఏళ్ల క్రితం వచ్చిన ఈ చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కూడా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నేచర్, సీడ్ ఫౌండేషన్ వంటి స్వచ్ఛంద సంస్థలు ర్యాలీ విజయవంతానికి తమ వంతు సహకారాన్ని అందించాయి. ముఖ్యంగా ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థుల ఉత్సాహం ర్యాలీకి ప్రధాన బలమై నిలిచింది.యజమానులు, కార్మికులు మరియు సామాన్య ప్రజలందరూ వెట్టి చాకిరి చట్టం, దానిలోని రక్షణాత్మక నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రహదారి పై గుంతలు: పొంచి ఉన్న ప్రమాదాలు



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 9 :** ఆనందపురం మండలం పరిధిలోని వేములవలస జంక్షన్ వద్ద రహదారిపై భారీ గుంతలు ఏర్పడడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో గుంతల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకించి రాత్రి సమయాల్లో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్న ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. భారీ వాహనాలు గుంతలను తప్పించేందుకు అడ్డదిడ్డంగా మలుపులు తీసుకోవడంతో ట్రాఫిక్ జామ్లు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారు.వర్షాల ప్రభావంతో రహదారి దెబ్బతిం టుండటంతో ప్రమాదాల ముప్పు రోజు రోజుకీ పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత రహదారి, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి గుంతలను పూడ్చి రహదారిని మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.ప్రయాణికుల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రమాదాలు మరింత పెరిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

3వ పేజీ తరువాయి

న్నారు.ఈ సందర్భంగా హైవే మొబైల్స్లో రేడియం జాకెట్స్, బెటన్ స్టిక్స్, హెచ్చరిక బోర్డులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లను తనిఖీ చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండా లని, నిబంధనల ఉల్లం ఘన పై ఏమాత్రం ఉపేక్షించ బోమని అదనపు ఎస్పీ ఎల్. మోహన రావు హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ బి.మోహన రావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, వెంకటనారాయణ, రమేష్, ఎస్సైలు ఆదినారాయణ, విక్టోరియా రాణి హైవే మొబైల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు బోధన పరిశోధనపై ఎన్ఐటిటిటీఆర్ శిక్షణ ప్రారంభం




**టెక్కలి ఫిబ్రవరి 09 మనం న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా, టెక్కలి సమీపంలోని ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు బోధన పరిశోధన అంశం పై ఎన్ఐటిటిటీఆర్ (జాతీయ సాంకేతిక ఉపాధ్యా యుల శిక్షణ మరియు పరిశోధనా సంస్థ) సహకారంతో ప్రత్యక్ష ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరావు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్ర మంలో శిక్షకులుగా పాల్గొన్న డా.కె .వెంకటరావు కృత్రిమ మేధస్సు సాధనాలను బోధన ప్రక్రియ లోను, పరిశోధనా కార్యాచరణలోను సమర్ధవంతంగా వినియోగించే విధానా లపై అధ్యాపకులకు విస్తృత అవగాహన కల్పించారు. ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాలు లోతైన విద్యా చర్చలకు, ప్రాయో గిక అభ్యాసానికి తోడ్పడతాయని వక్తలు పేర్కొన్నారు.భవిష్యత్తు విద్యా సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేలా అధ్యాపకులను సిద్ధం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా ఎవిఎస్ శ్రీనివాసరావుతో పాటు కన్వీనర్లుగా డా. పి. శ్రీహరి, డా. డి. ఆజాద్ వ్యవహారించారు.

# ప్రహరీ నిర్మాణాల పేరుతో జ(త)రిగిపోతున్న పాఠశాల స్థలం!??

### ఎవరి లబ్ధి కోసం ప్రహరీ మార్పు!?

### కుషించుకుపోతున్న పాఠశాల స్థలం అయినా స్పందించని యంత్రాంగం..???

### సర్వే జరిపి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ ఉన్న తల్లిదండ్రులు!!

**అనకాపల్లి/ చీడికాడ మనం బ్యూరో :** ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు ప్రజా ప్రతినిధులు నిమ్మకు మీరెత్త నట్లు వ్యవహరించడంతో ప్రహరీ నిర్మించినప్పుడల్లా ప్రభుత్వ స్థలం తరిగిపోతుంది. అయినా అధికారులు కానీ పాఠశాల సిబ్బంది సైతం స్పందించకపోవడం విచారకరం. అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల చుట్టూ గతంలో ఉండే ప్రహరీని తొలగించి నూతనంగా ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఆ సమ యంలో ప్రహారికి అడ్డంగా ఉన్నాయని విలువైన చెట్లు సైతం మాయమై పోయాయి. అయితే ప్రస్తుతం ఒకవైపు మామూలుగా ఉన్న ప్రహరీని తొలగించి నూతన ప్రహరి నిర్మాణానికి ప్రజాప్రతినిధులు స్కూల్ కమిటీ చర్యలు చేపట్టింది. ఇంతవరకు బాగానే ఉంది. గతంలో ప్రహరీ నిర్మాణంలో ప్రహరీ బయటకు ఒక అడుగు స్థలం విడిచిపెట్టి ప్రహరీ నిర్మించినట్లు విద్యార్థులు తల్లితండ్రులు చెబుతున్నారు. ప్రస్తుతం తొలగించిన ప్రహరీపై ప్రహరీ నిర్మించాల్సి ఉండగా తొలగించిన ప్రహరీ పక్కన అడుగు అడుగున్నర దూరంలో నిర్మించేందుకు గాను చర్యలు చేపట్టారు. ఈనూతన ప్రహరీ నిర్మాణానికి పాత ప్రహరీకి అడుగు దూరంలో గుంత తవ్వడంతో ఆ గుంత మధ్యన పిల్లర్ వేసి పిల్లలకి ఆనుకొని ప్రహరీ నిర్మించడం వల్ల బయటకు సుమారు అడుగు నుండి రెండు అడుగుల వరకు ప్రభుత్వ స్థలం విడిచి పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే పాఠశాల స్థలానికి నిర్మిస్తున్న ప్రహరీ పక్కన ఉన్న రైతు ప్రహారికి ఆనుకొని టేకు మొక్కలను నాటడంతో అవి కాస్త పెరుగుతుండడంతో ప్రహరీ బీటలు వారి పడిపోతుందని దీంతో మరల పహార నిర్మాణానికి అధికారులు చర్యలు చేపడుతున్నారని. దీనివల్ల ప్రభుత్వం నిధులు దుర్వినియోగం కావడమే కాకుండా ప్రభుత్వ స్థలం సైతం పక్కన ఉన్న రైతుకు

4లో

# జిల్లా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో ఆధార్ నమోదు సెంటర్ ప్రారంభం

**అల్లూరి జిల్లా పాడేరు మనం న్యూస్ : ఫిబ్రవరి 9:** జిల్లా ప్రధాన కేంద్రం స్థానిక ఐటీడీఏ లో సోమవారం ఆధార్ నమోదు సెంటర్ను ఐటిడిఏ పీవో తిరుమణి శ్రీ పూజ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 150 ఆధారు ఎన్రోల్మెంట్లు కిట్లు మంజూరయ్యాయని,వీటిని జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. కేంద్రం ద్వారా పుట్టిన తేది సవరణలు, బయోమెట్రిక్ అప్డేట్స్ మరియు కొత్త ఆధార్ వంటి సేవలు ఇక్కడ లభిస్తాయని ముఖ్యంగా సచివాలయాలు మరియు ఆధార్ సేవ కేంద్రాల ద్వారా మారుమూల గ్రామాల్లోని ప్రజలకు కూడా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఏ ఒక్క దరఖాస్తు కూడా తిరస్కరణకు గురికాకుండా చేస్తామని ఆమె తెలిపారు. మారుమూల ప్రాంతాలలో పరిష్కారం అవ్వలేని ఆధార్ ఫిర్యాదులు పాడేరు ఐటీడీఏ ఆధార్ సెంటర్లో పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ ఏపీఓ పి టి జి వెంకటేశ్వరరావు, పీఎంయు ప్రాజెక్ట్



ఇంప్లిమెంట్ అధికారి రాంగోపాల్, అడిషనల్ ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ అధికారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన జీవీఎంసీ కమిషనర్

వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం సింహాచలం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జె. వెంకట్రావు , సోమవారం భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.?ఈ సందర్భంగా నూతన ఈఓకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. బాధ్యతాయుతమైన ఈ పదవిలో స్వామివారి సేవ చేస్తూ, ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఏప్రిల్ 20న జరగనున్న స్వామివారి చందనోత్సవం అత్యంత కీలకమైనదని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సింహాచల క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగానే కాకుండా, పర్యాటకంగా కూడా తీర్చిదిద్దేందుకు నిర్దిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.?భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు, రవాణా, పారిశుధ్యం మరియు తాగునీటి సౌకర్యాల విషయంలో ఎక్కడా లోటు రాకుండా చూడాలని , క్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.?ఈఓ జె. వెంకట్రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనలను పరిగణనలోకి తీసుకుని, అందరి సహకారంతో దేవస్థాన ప్రతిష్టను మరింత పెంచేలా, భక్తుల సౌకర్యార్థం అంకితభావంతో



పనిచేస్తానని పేర్కొన్నారు.?ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు మంత్రోచ్చారణలతో ఎమ్మెల్యే కి ఆశీర్వచనాలు అందించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ తిరుమలేశ్వరరావు, ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ.ఎస్.ఐ హాస్పిటల్ ను పరిశీలించిన ప్రభుత్వ విప్

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**

సింధియా న్యూ కాలనీ సమీపంలో ఉన్న ప్రభుత్వ ఈ.ఎస్.ఐ హాస్పిటల్ ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు సోమవారం పరిశీలించారు.హాస్పిటల్ పరిశుభ్రతను పరిశీలించి సందర్శకులను సమస్యలపై ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్ నందు వ్యర్థాల విభజన విధానాన్ని పరిశీలించి, వివిధ వార్డులో చికిత్స పొందుతున్న రోగులను మరియు ఓపి పేషెంట్స్ ను పరామర్శిని కి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం హాస్పిటల్ అభివృధి పనితీరు పై సమీక్షించారు. ప్రాణాంతక క్యాన్సర్ బారినపడిన.ఖరీదైన వైద్యం చేయించుకోలేక దినదిన గండంగా బతుకీడుస్తున్న పేదల ప్రభుత్వం ప్రవేశపెట్టిన 5 & 2 లక్షల ఖరీదు చేసే ఇంజక్షన్స్ సుమారు 96 పేషెంట్లకు 2.9 కోట్ల విలువగల ఇంజక్షన్లు ఉచితంగా ఈ కూటమి ప్రభుత్వంలో ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ సూపరిండెంట్ ఫణీంద్ర ఆర్.ఎం.వో శ్రీధర్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మానాపురం మహాలక్ష్మి, సేవా నిరతి..!!

**ఆనందపురం. ఫిబ్రవరి 9. మనం న్యూస్ :** శిష్టకరణాల ఫౌండేషన్ కు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని శిష్టకరణం ఫౌండేషన్ రాష్ట్ర మహిళా ధ్యక్షురాలు మానాపురం మహాలక్ష్మి పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల నిర్వహణకు గాను తనవంతుగా కొంత నగదు విరాళంగా అందజేశారు. తమ ఫౌండేషన్ ద్వారా చాలా సేవా కార్యక్రమాలు జరుగుతుండటం పట్ల ఆమె హర్షం ప్రకటించారు. అందరము సమిష్టిగా ఉంటే ఏదైనా సాధించగలమన్నారు. ముఖ్యంగా పదవులు శాశ్వతం కాదని సేవా మార్గమే మంచిదని మహాలక్ష్మి అభిప్రాయపడ్డారు.



## ప్రహరీ నిర్మాణాల పేరుతో జ(త)రిగిపోతున్న పాఠశాల స్థలం!??

4వ పేజీ తరువాయి

ప్రహరీ నిర్మించినప్పుడల్లా అడుగు రెండు అడుగులు కలిసి వస్తుందని విమర్శలు లేకపోలేదు. ప్రహరీ జరిపి నిర్మించడం వల్ల పక్కనున్న రైతుకు లాభం చేకూరుతుందే కానీ ప్రభుత్వ స్థలం తగ్గిపోతున్న విషయాన్ని ఎవరు పట్టించుకోవడంలేదని అధికారులు తక్షణమే స్పందించి పాత ప్రహరీ తొలగించిన చోటే నూతన ప్రహరీ నిర్మించాలని లేకుంటే ఆందోళన చేయడానికి కన్నా వెనకాడ బొమ్మని విద్యార్థుల తల్లితండ్రులు పలువురు చెబుతున్నారు. అయితే ఈ విషయాన్ని పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం గోవిందరావు వద్ద ప్రస్తావించగా సమస్య తన దృష్టికి వచ్చిందని పాఠశాల హెచ్ఎం, మండల విద్యాశాఖ అధికారి బొంజు బాబు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. గుత్తేదారుకు చెప్పిన స్పందించడం లేదన్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ సర్పంచ్ మహిళ కావడంతో ఆమె తనయుడికి పలుమార్లు తెలిపినప్పటికీ స్పందించడం లేదని, ప్రహరీ నిర్మాణ బాధ్యతలు తీసుకున్న వ్యక్తిని అడిగితే ప్రజా ప్రతినిధులు చెప్పినట్లుగానే నిర్మిస్తున్నానని చెబుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రహరీ గుంతలు తీసే సమయంలో పక్కనున్న రైతు దగ్గర ఉండి మరి గుంతలు తీయించారంటే ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురి అవుతున్న పట్టించుకునే నాధుడే లేదని అభిప్రాయాలు లేకపోలేదు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ స్థలాన్ని సర్వే జరిపి ప్రభుత్వ స్థలం హద్దులు నిర్ణయించిన అనంతరం ప్రహరీ నిర్మించాలని లేకపోతే భవిష్యత్ తరాలకు స్థలం లేకుండా పోతుందని పలువురు చెబుతున్నారు. అయితే ఈ సమస్యపై మండల విద్యాశాఖ అధికారి బొంజు బాబు దృష్టికి తీసుకు వెళ్లగా తన దృష్టికి వచ్చిందని గ్రామ సర్పంచ్, టిడిపి మండల శాఖ అధ్యక్షుని దృష్టికి తీసుకువెళ్లి యధావిధిగా నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అయితే అధికారులు పట్టించు కోకపోవడంతో ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహ రించడం వల్ల ప్రభుత్వ స్థలం కరిగిపోతుందని అధికారులు తక్షణమే స్పందించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి వైసీపీ అండ

## సుంట్రూ బంగారయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి భరోసా



మనం న్యూస్ మారేడుమిల్లి: పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ రామన్నవలస గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సూంట్రూ.బంగారయ్య ఇల్లు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది.ఈ విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యేధనలక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, ఇంటి అవసరాలకు ఉపయోగపడే పైకప్పు రేకులు అందజేయడంతో పాటు ఆర్థిక సహాయం కూడా అందించారు. భవిష్యత్తులో కూడా అన్ని విధాలా ఆదుకుంటామని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వై.ఎస్.ఆర్ సీ.పీ మండల పార్టీ అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ రెడ్డి, ఎం పీ.పీ ఎస్ లలిత కుమారి వైస్ ఎం.పీ.పీ ఎల్.రవి కుమార్,ఎం పీ.టీ.సీ ఎమ్.అనిల్ కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు జి.ధర్మరాజు, నియోజకవర్గ బీ.సీ సెల్ బి.గంగరాజు, ఆర్టీఐ అధ్యక్షుడు జి. అనిల్ కుమార్, వై.సి.పి.మండల యూత్ నాయకులు సునీల్ మండల బూత్ కన్వీనర్ సుబ్బారెడ్డి, బన్ను, డి.స్మిత్,వి.అబ్బులు,అరుణ,ఎం.రమణ, శంకరమ్మ, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 9 :** మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చొరవతో ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆకులు వారి కల్లాల్లో సుమారు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో 200 మీటర్ల సిమెంట్ రోడ్డుకు 10 లక్షల రూపాయల ఖర్చుతో సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోరాడ అచ్యుత రాంబాబు, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, కోన శ్రీనివాసరావు గుడిలోవ నీటి సంఘం చైర్మన్ కర్రోతు సత్యనారాయణ నాయకులు బంటుపల్లి గోవిందరావు, బశీటుపల్లి శ్రీనివాసరావు, జయరాం తదితరులు పాల్గొన్నారు.



# జాయింట్ కలెక్టర్‌కు మత్స్యకారుల సమస్యలపై వాసుపల్లి వినతి

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**
విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరీంధిర ప్రసాద్, అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదీశ్వర రావు, అధ్వర్యంలో కలెక్టర్ సమావేశ మందిరంలో మాతృ మరణాల పై డిస్ట్రిక్ట్ మెటర్నిటీ డెత్ సర్వేలేన్స్ రెస్పాన్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ 2025 నెలలలో జరిగిన 3 మాతృ మరణాలు, నవంబర్ నెలలో నక్కవానిపాలెం పట్టణ ఆరోగ్యకేంద్ర పరిదిలో 1 మాతృ మరణం, భవాని గార్డెన్స్ పట్టణ ఆరోగ్యకేంద్ర పరిదిలో 1 మాతృ మరణం డిసెంబర్ నెలలో న్యూ గాజువాక పట్టణ ఆరోగ్య కేంద్రం పరిదిలో 1 మాత్ర మరణం పై సమీక్ష నిర్వహించారు. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూమాతృమరణాలు ఇకముందు సంభవించకుండా చూసుకోవాల్సిన భాద్యత సంబందిత ఆరోగ్య కేంద్రం యొక్క మెడికల్ అధికారి పై ఆధారపడి ఉంటుందని మరియు సంబందిత ఏఎన్ఎం సమయానికి గర్భిణీ స్త్రీ కి అవసరమైన సేవలను గుర్తించి అందజేయాలని తెలియచేశారు. ఇకముందు మాతృమరణాలు జరిగితే చర్యలు తీసుకోబడతాయని, హై రిస్క్ గర్భిణీ లు ప్రసవానికి వచ్చినప్పుడు కాలయాపన చేయకుండా కేజీహెచ్ కు గాని వి జి హెచ్ కు గాని రిఫర్ చేయాలని ఆ విధంగా సురక్షిత కాన్పు జరిగేలా చూడాలని సూచించారు. ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు ఆడపిల్లలకు కౌమారదశ నుండి జరిగే మార్పులపై అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీలకు గర్భాధారణ నుండి అవగాహన కల్పించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి వారికి సమయానికి టీకాలు, పోషకాహారం మొ" ఆరోగ్య సేవలను అందేటట్లు చూడాలని తెలియచేశారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు బర్త్ ప్లానింగ్ సక్రమంగా చేయాలని మరియు ఆయా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య స్థితి పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశశీలో డా.శంకర్ ప్రసాద్, డి సి హెచ్ ఎస్, ఏపీ వివిపి డా.ఉషాప్రసాద్, సూపరింటెండెంట్, బి జి హెచ్ డా.సౌమిని, గైనకాలజిస్ట్, హెచ్ఓడి, కేజీహెచ్, డా.లూసి, డిఐఓ, డా.ఎన్.వి .సమత, విమెన్ హెల్త్ ఆఫీసర్, డా.రాదాకృష్ణ, జనరల్ మెడిసిన్, కేజిహెచ్ డా.శ్రీలక్ష్మి, అనస్తీసియా, డా.షర్మిల, గైనకాలజిస్ట్, అసోసియేట్ ప్రొఫెసర్, డా.ఆర్.ఎన్.నాయుడు, బ్లడ్ బ్యాంకు, కేజీహెచ్, డా.టి.అప్పారావు, ఎన్టీఆర్ వైద్య సేవ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, శ్రీమతి ఎం.సత్యవతి, డి పి హెచ్ ఎన్ ఓ, పట్టాన ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది, సంబందిత ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం పాల్గొన్నారు.

# దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత...

## అధికారుల ఆకస్మిక తనిఖీలు



**మారేడుమిల్లి (రంపచోడవరం):**మారేడుమిల్లి మండలం దేవరపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలురు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులకు రెండు రోజుల క్రితం అల్పాహారం వికటించడంతో కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు వచ్చాయి. వెంటనే స్పందించిన అధికారులు విద్యార్థులను రంపచోడవరం ఏరియా ఆసుపత్రి, మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి ప్రత్యేక వైద్యం అందించారు.ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డైరెక్టర్ వి. ప్రసన్న వెంకటేష్ సోమవారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతో పాటు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి,పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పాఠశాల వసతులు, వంటశాల, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. ఆహారం తయారీ విధానం,నిత్యావసర సరుకుల నాణ్యత, నీటి సరఫరా, మెనూ అమలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, శుభ్రత పాటి ంచాలని,కాచి చల్లార్చిన తాగునీరు అందించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, డీ.ఎంహె.చ్.ఓ సరిత, మాజీ ఎమ్మెల్యే ఎన్. ధనలక్ష్మి,ఎం.పీ.పీ. లలిత,వైస్ ఎం.పీ.పీ. రవికుమార్, గిరిజన సంఘం నాయకులు లోత రామారావు,బి. కిరణ్,వైద్యా ధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు గంటా శంకుస్థాపన



**భీమునిపట్నం, మనం న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని 9 జీవీఎంసీ వార్డుల్లో రూ. 160 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. 2 వ వార్డు పరిధిలోని సబ్బివాని పేట, దొరతోట, డెక్కాతి పేట, సంగివలస, రాజలింగం పేట, కుమ్మరివీధి తదితర ప్రాంతాల్లో రూ. 4.15 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి హయాంలో వెల్లువలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 2014-19 మధ్య భీమిలి ఎమ్మెల్యేగా, మంత్రిగా రికార్డు స్థాయిలో రూ. 4,700 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. ఇప్పుడు అదే స్థాయిలో అభివృద్ధి చేసి 93 వేల రీసౌండ్ మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజల రుణాన్ని తీర్చుకుంటానన్నారు. కార్యక్రమంలో భీమిలి జోనల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, భీమిలి జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కూటమి నాయకులు గంటా నూకరాజు, జీరు సత్యం, తమ్మిన సూరిబాబు, దండి వెంకటేష్, కొప్పల రమేష్, గొలగాని నరేంద్ర, పాసి నరసింగరావు, సూరాల సత్య వర ప్రసాద్, గరికిన కింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 55 ఫిర్యాదుల స్వీకరణ

## సత్వర పరిష్కారానికి జిల్లా అదనపు ఎస్పీఆదేశాలు



**అనకాపల్లి, మనం బ్యూరో ఫిబ్రవరి 09:** అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు మొత్తం 55 ఫిర్యాదులను స్వీకరించారు.భూ తగాదాలు-25,కుటుంబ కలహాలు-2, మోస పూరిత వ్యవహారాలు-4,ఇతర విభాగాలకు చెందినవి-24ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలి. 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు.ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న అదనపు ఎస్పీ "ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై జీ.విశ్వనాథం ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శెట్టిబలిజ కమ్యూనిటీ భవనం పునః ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక :** వేదాంత విజిసిబి పోర్ట్ సహకారంతో 39 వ వార్డు పరిధిలో పద్మా నగర్ వద్ద శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరై, ప్రారంభించారు .కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా సామాజిక భవనాల రూపురేఖలను మారుస్తున్నామని అదేవిధంగా కొత్తగా పలు కమ్యూనిటీ హాల్ లో ప్రారంభించే దిశగా అడుగు వేస్తున్నామని తెలియజేశారు. ప్రజల అభివృద్ధి ప్రజల యొక్క ఆకాంక్ష మేరకు పలు నిర్మాణంతో పాటు సామాజిక భవనాలను ఏర్పాటులో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని తెలియజేశారు. శెట్టిబలిజ సామాజిక వర్గం నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యమైనదని వారు ఎన్నికల సమయంలో అన్ని విధాలుగా సహకరించారనీ వారిని ఎన్నటికీ మర్చిపోలేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏడు లక్షల వ్యయంతో ప్రజా అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టారని, ఫ్లోరింగ్, విద్యుత్ ఏర్పాట్లు, లైటింగ్ తో పాటు మౌలిక సదుపాయాలు మెరుగు పరిచారని తెలిపారు. శెట్టి బలిజ సామాజిక భవనం పునః నిర్మాణానికి సహకరించిన వేదంత,విజిసిబి పోర్ట్ సహకారానికి అదేవిధంగా జీవీఎంసీ సహకారం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, స్థానిక కార్పొరేటర్ సాధిక్ , ఎస్ కే ఎంఎల్ మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం, స్థానిక పెద్దలు శ్రీనివాస్, దానేష్ ,రాజు , ఇల్లా రాజు, కోటమ్మ ,ప్రణీత్ కొండ బాబు, తాతారావు, మసే న్, రాజాతో పాటు జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్అప్పారీ గిరిబాబు పెద్దలు కృష్ణ గౌడ్, గణేష్, సి ఎస్ ఆర్ హెడ్ లక్ష్మీ, ఆపరేషన్ హెడ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# స్వర్గీయ మజ్జి అప్పారావు సంస్మరణ సభ

## అనాధ వృద్ధులకు అన్నదానం



**ఆనందపురం. ఫిబ్రవరి 9. మనం న్యూస్ :** ఆనందపురం మండలం యంపిపి ప్రతినిధి మజ్జి వెంకట్రావు సోదరుడు కీ.శే. మజ్జి అప్పారావు తృతీయ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆనందపురం మండలంలోని తర్లువాడ పంచాయతీ లో కుటుంబ సభ్యులు సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. సంస్మరణ సభలో బాగంగా కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు కీ.శే మజ్జి అప్పారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పి ంచారు .అనంతరం యంపిపి ప్రతినిది మజ్జి వెంకట్రావు సతీ సమేతంగా మధ్యాహ్నం మధుం ˇవాడలో గల వృద్ధాప్య అనాద శరణాలయం 100 మందికి మందికి భోజనం ఏర్పాటు చేశారు.మజ్జి వెంక ˇట్రావు మాట్లాడుతూ నా సోదరుడు భౌతికంగా మా మధ్య నుంచి దూరం అయినా చిరం జీవి లా మా మనసుల్లో ఉంటాడని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో యంపిపి డా.మజ్జి శారదా ప్రియాంక ,వైసిపి పార్టీ వర్కింగ్ కమిటీ అద్యుక్షులు మజ్జి వెంకట్రావు ,తర్లువాడ సర్పంచ్ బిర్బి నాయుడు,బాలి అప్పల రాజు (బంకు రాజు) ,బాలి వెంకట రాజు,కుటంభ సబ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గోద్రేజ్ ఆగ్రోవెట్ నుంచి కొత్త కీటక నాశిని టకాయ్ విడుదల




విజయనగరం మనంన్యూస్ : భారత్‌లోని ప్రముఖ వైవిధ్యభరితమైన అగ్రి బిజినెస్ సంస్థలలో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), వరి పంట కోసం అభివృద్ధి చేసిన సరికొత్త కీటక నాశిని టకాయ్ ని విడుదల చేసింది. జపాన్‌కు చెందిన ఐఎస్‌కే సంస్థ అభివృద్ధి చేసిన సైక్లాప్రిన్ టెక్నాలజీతో రూపొందిన టకాయ్, వరిలోని ప్రధాన తెగుళ్లైన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగులపై సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనిని నాట్లు వేసిన 15 నుంచి 30 రోజుల తర్వాత ఒకసారి, మళ్లీ 40 నుంచి 60 రోజుల తర్వాత 160 మి.లీ మోతాదులో వాడితే, వరి పంటకు సుదీర్ఘ కాలం పాటు రక్షణ లభిస్తుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ ప్రతినిధి సునీల్ కటారియాచెప్పారు. మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ మరియు చెరకు పంటలలో కూడా టకాయ్ వినియోగానికి సంబంధించి లేబుల్ అనుమతులు పొందే ప్రక్రియలో కంపెనీ ఉందన్నారు.తీవ్రస్థాయిలో కాండం తొలిచే పురుగు ఆశించినప్పుడు 30 శాతం నుండి 40 శాతం వరకు దిగుబడి నష్టం వాటిల్లుతుందని, అదేవిధంగా ఆకు ముడత పురుగు ఉధృతి వల్ల 20 శాతం నుండి 30 శాతం వరకు దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఇవి తరచూ పంట ప్రారంభ మరియు మధ్య దశలలో దాడి చేస్తాయి, ఆ సమయంలో వీటిని గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టడం సవాలుతో కూడుకున్న పని. ఈ కారణాల వల్ల, భారత్ 150.18 మిలియన్ టన్నుల ఉత్పత్తితో ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా ఉన్నప్పటికీ, హెక్టారుకు సగటు దిగుబడి మాత్రం 2.9 టన్నుల వద్దే తక్కువగా ఉందన్నారు. ఇది ప్రపంచ అత్యుత్తమ దిగుబడి అయిన 5 టన్నులు/హెక్టారుతో పోలిస్తే చాలా తక్కువ అన్నారు. “భారతీయ వరి రైతు విజయం అనేది సమర్థవంతమైన తెగుళ్ల నివారణపైనే ఆధారపడి ఉంటుంది. టకాయ్ ద్వారా మేము వరి రైతులకు తమ పంటలను తెగుళ్ల నుండి రక్షించుకునేలా చేయడమే కాకుండా, వేగవంతమైన నియంత్రణను, సుదీర్ఘ కాలం పాటు పని చేసే పరిష్కారాన్ని అందిస్తున్నాం అని, తద్వారా పంట ఆరోగ్యం మెరుగుపడుతుంది” అని తెలిపారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ వద్ద మా లక్ష్యం, మన రైతులు ఎదుర్కొంటున్న పర్యావరణ మరియు మార్కెట్ సవాళ్లను పరిష్కరించే పంట రక్షణ మార్గాలను అందించడం అని, టకాయ్ లాంచ్ మా వ్యూహానికి అనుగుణంగా ఉంది. మా పరిశోధన నైపుణ్యం, క్షేత్రస్థాయిలో మాకున్న పటిష్టమైన నెట్‌వర్క్ ద్వారా కీలకమైన పంటల విషయంలో మా పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తున్నాం అన్నారు. ఇది రైతులకు సాధికారతనివ్వడమే కాకుండా, వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తుంది” అని వివరించారు.

# తల్లిదండ్రులు లేని పిల్లలకు సహాయం అందిస్తున్న రమణ



**రోలుగుంట మనం న్యూస్ ఫిబ్రవరి 9 :** రోలుగుంట మండలంలో బుచ్చింపేట గ్రామానికి చెందిన అనుమురెడ్డి రమణ మాట్లాడుతూ రోలుగుంట మండలంలో 24 పంచాయతీల్లో తల్లిదండ్రులు లేని పిల్లలకు విద్య పరంగా అన్ని సహాయాలు అందిస్తానని ఇటువంటి పిల్లల వివరాలు మీ ప్రాంతంలో గుర్తించి పంపితే వారిని స్వయంగా కలిసి పాఠశాల ఫీజు పుస్తకాలు ఇతర సమగ్రి అవసరాలతో పాటు పూర్తి విద్యా సహకారాలు అందిస్తానని బుచ్చంపేట వార్డు కార్యదర్శి అనిమిరెడ్డి రమణ ప్రకటించారు సామాజిక సేవలో ముందంజలో నిలిచిన రమణ ఈ కార్యక్రమంలో గ్రామీణ పిల్లలవిద్య భవిష్యత్తును మెరీ గుపరచాలనే గొప్ప లక్ష్యాన్ని పెట్టుకున్నారు ప్రతి పంచాయతీ నుంచి వివరాలు సేకరించి పిల్లలకు తగిన సహాయం చేయడమే మా లక్ష్యం గ్రామాల్లో విద్యా అవకాశాలకు కొత్త ఆశతో మార్గం చేస్తుందని తెలిపారు

# పంప్డ్ స్టోరేజ్ నిర్వాసితులకు న్యాయం చేయండి..

## దశాబ్దాలుగా సీలేరునే నమ్ముకొని జీవిస్తున్నాం : జేఏసీ ఆవేదన



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 9 మనం ప్రతినిధి :**మండలంలో సీలేరులో నిర్మించనున్న పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ కారణంగా నిర్వాసితులయ్యే గ్రామాల ప్రజలను ఆదుకోవాలని సీలేరు పంప్డ్ స్టోరేజీ జేఏసీ నాయకులు ఏపీ జెన్‌కో అధికారులను కోరారు. సోమవారం ఎస్ఈ (సివిల్) జాకీర్ హుస్సేన్, ఎస్ఈ (పంప్డ్ స్టోరేజీ) హనుమాన్‌తో పాటు మెగా ఇంజినీరింగ్ కంపెనీ ఏజీఎం రవిబాబుకు వినతిపత్రాలు అందజేశారు.సీలేరు గ్రామం ఏర్పడినప్పటి నుంచి కాయాకష్టం చేస్తూ ఈ ప్రాంతాన్నే నమ్ముకుని జీవిస్తున్నామని, జలవిద్యుత్ కేంద్రం నిర్మాణ సమయంలో అధికారుల ఆహ్వానంతో వచ్చి ఇక్కడే స్థిరపడ్డామని జేఏసీ సభ్యులు తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా కూలి పనులు, చిన్న వ్యాపారాలతో జీవనం సాగిస్తున్న తమకు ఇప్పుడు ప్రాజెక్ట్ వల్ల వేరే ఆధారం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సీలేరు, జీడీసీ క్యాంపు, లైకోన్‌పూర్, చంద్రుపల్లి, చింతపల్లి క్యాంపు, పార్వతీనగర్, టీఆర్సీ క్యాంపు, బూసికొండ, శాండికోరి తదితర గ్రామాల ప్రజలు నిర్వాసితులయ్యే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇళ్లు, దుకాణాలు కోల్పోయే వారికి తగిన నష్టపరిహారం, పునరావాసం కల్పించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రాజెక్ట్ నిర్మాణంతో ప్రస్తుత స్మశానం మూసుకుపోయే అవకాశం ఉండటంతో ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలని కోరగా, దీనిపై పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు జేఏసీ సభ్యులు తెలిపారు.

# కలిగొట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**భీమునిపట్నం, మనం న్యూస్:** స్థానిక చిన్న బజార్ డచ్ వీధిలో కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలిగొట్ల శ్రీదేవి జయంతిని పురస్కరించుకొని ఆదివారం 10వ రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ ప్రారంభించగా ముఖ్య అతిధిగా విశాఖ నార్త్ ఏసీపీ అప్పలరాజు, భీమిలి సీఐ తిరుమలరావు పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరం నందు ఎన్ ఆర్ ఐ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ పరశురామ్, విద్యార్థులు, మరియు స్వచ్ఛందంగా విచ్చేసిన ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలం, పూసపాటి రేగ మండలం, జి చోడవరం గ్రామ యూత్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, ఔత్సహికులు, దివిస్ కు చెందిన ఉద్యోగులు 71 మంది రక్తదానం చేసారు. ఈ సందర్భముగా రక్తదాన దాతలకు మెమంటో, సర్టిఫికెట్, మరియు 2 లక్షల వ్యక్తిగత ప్రమాద భీమా పాలసీ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల భానోజీరావు, కలిగొట్ల శ్రీనివాస రావు, చంద్రశేఖర్, కలిగొట్ల వారి కుటుంబ సభ్యులు, మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఒడిస్సా నుంచి లిక్విడ్ గంజాయి అక్రమ రవాణా భగ్నం

## -7 కేజీల గంజాయి స్వాధీనం ముగ్గురు అరెస్ట్,ద్విచక్ర వాహనాలు సీజ్ :సీలేరు ఎస్ఐ ఎండి. యాసిన్




**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 9 మనం ప్రతినిధి :** సరిహద్దు ప్రాంతమైన సీలేరులో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి భారీగా అక్రమంగా తరలిస్తున్న లిక్విడ్ గంజాయి రవాణాను భగ్నం చేశారు. ఒడిస్సా రాష్ట్రం నుంచి మైదాన ప్రాంతాలకు తరలిస్తుండగా సుమారు 7 కేజీల లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సీలేరు ఎస్ఐ ఎండి,యాసిన్ వెల్లడించారు. వివరాల ప్రకారం, ఒడిస్సాలోని డబుల్ పహాడ్ ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసిన నిందితులు రెండు ద్విచక్ర వాహనాలపై రహస్యంగా తరలిస్తున్నారు. సోమవారం నిర్వహించిన సాధారణ వాహనాల తనిఖీల్లో పోలీసులు అనుమానం వచ్చి వాహనాలను ఆపి తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. వెంటనే నిందితులను అదుపులోకి తీసుకుని వాహనాలను సీజ్ చేశారు.అరెస్టైన వారిలో డబుల్ పహాడ్‌కు చెందిన ఒకరు, జీకేవీధి మండలం రింతాడ గ్రామానికి చెందిన వీరయ్య, దారకొండ ప్రాంతానికి చెందిన బంగార్రాజు ఉన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.సరిహద్దు మార్గాలను ఉపయోగించి మాదకద్రవ్యాల అక్రమ రవాణా పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు నిఘాను మరింత కట్టుదిట్టం చేశారు. చెక్‌పోస్టులు, ఆకస్మిక తనిఖీలు, వాహనాల పరిశీలనలను నిరంతరం కొనసాగిస్తూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు. ప్రజలు కూడా అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఇలాంటి దాడులు కొనసాగుతాయని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# పోచవరం గ్రామంలో పాటల పోటీలు



మనం న్యూస్ కూనవరం కూనవరం మండలం పోచవరం కాలనీ గ్రామంలో కళ్యాణ్ సుమిత్ర దంపతుల వివాహ వివాహ వార్షికోత్సవ మరియు సుమిత్రాకు డాక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మరియు గ్రామ మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి వారికి ప్రోత్సాకంగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు గారు చెలికాని ఉమామహేశ్వర గారు సోమయ్య గారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు అలాగే పోచవరం కాలనీ సెక్రటరీ సుష్మ సచివాలయం సిబ్బంది ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రవి గ్రామ పెద్దలు మహిళలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎడవల్లి భాస్కర్ రావు గారు మాట్లాడుతూ 9లో

# సింహాచలం దేవస్థానం అభివృద్ధి , చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

(మొదటిపేజి తరువాయి)

అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు తీసుకున్నారు.దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు, ప్రసాదం పంపిణీలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్యం, విద్యుదీకరణ, భద్రత మరియు రవాణా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.ఉత్సవ సమయంలో అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా సేవలందించాలని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో ఆలయ సహాయ కార్యనిర్వహణా ధికారులు, పర్యవేక్షణ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ఆలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యుఫోరియా మూవీ మనసుకు హత్తుకునే సినిమా

## ప్రతి ఒక్కరు తప్పక చూడాల్సిన సినిమా విశాఖపట్నం సిపి శంకబ్రత బాగ్చి




**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**
తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభావంతమైన దర్శకుల జాబితాలో గుణశేఖర్ పేరు ఉంటుంది.మూడు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఆయన ఎన్నో సూపర్ హిట్ సినిమాలు తెరకెక్కించారు. ఒక్కడు, రుద్రమదేవి, రామాయణం వంటి చిత్రాలతో చరిత్రాత్మక, సామాజిక, యాక్షన్ జానర్లలో తన ప్రత్యేక ముద్ర వేశారు. అయితే, గత కొన్నేళ్లుగా గుణశేఖర్కు సరైన విజయం దక్కలేదు. శాకుంతలం ఫ్లాప్ తర్వాత సరికొత్త కాన్సెప్ట్ 'యుఫోరియా' మూవీని తెరకెక్కించారు. యువతరం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఎలాంటి నష్టాలు చూడాల్సి వస్తుందో నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా ఈ మూవీని తెరకెక్కించారు.నగరంలోని కిన్నెరా సినిమా హాల్లో నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ఆధ్వర్యంలో హోంగార్డ్ నుంచి సీనియర్ అధికారుల వరకు అందరూ తమ కుటుంబాలతో కలిసి 'యుఫోరియా' చిత్రాన్ని వీక్షించారు. మత్తు పదార్థాల ఉచ్చులో పడి యువత జీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారో ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారని యువతను ఆలోచింపజేసే ఇలాంటి సందేశాత్మక సినిమాలు సామాజిక మార్పుకు ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చిమాట్లాడుతు.ప్రతి ఒక్కరు తప్పక చూడాల్సిన చిత్రమే పేర్కొన్నారు ప్రస్తుత సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.చైత్ర (సారా అర్జున్) చదువులో టాపర్. ఐఏఎస్ కావాలనే కోరికతో సివిల్స్కి ప్రిపేర్ అవుతూ ఉంటుంది. ఆర్థికంగా బలంగా ఉన్న అమ్మాయి కూడా ఒకరోజు తన స్నేహితురాలు పిలుపుమేరకు ఓ పబ్కు వెళ్తుంది. అక్కడ చైత్రకు పరిచయమైన ఐదుగురు కుర్రాళ్లలో వికాశ్ (విఘ్నేశ్ గవిరెడ్డి) ఆమెపై కన్నేస్తాడు. డ్రగ్స్ మత్తులో ఉన్న వారందరూ చైత్రను నమ్మించి కారులో తీసుకెళ్తారు. ఈ క్రమంలోనే ఆమెపై దారుణంగా అత్యాచారానికి పాల్పడతారు. చైత్ర ఈ విషయాన్ని తన తల్లిదండ్రుల పోలీసులకు ఫిర్యాదు చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ కేసును కమిషనర్ జయదేవ్ (గౌతమ్ మేనన్) ఛేదించేందుకు రంగంలోకి దిగుతాడు.అయితే, చైత్రను అత్యాచారం చేసిన ఐదుగురు కుర్రాళ్ల బ్యాక్గ్రౌండ్ చాలా బలంగా ఉంటుంది. వారిలో సంపన్న కుటుంబాలకు చెందిన వారితో పాటు రాజకీయ, వ్యాపారవేత్తల పిల్లలు ఉన్నారు. ఇలాంటి క్లిస్టసమయంలో కమిషనర్ జయదేవ్ కేసును ఎలా ఛేదించారు? ఈ కేసులో నేను కూడా నేరం చేశానని వింధ్య వేములపల్లి (భూమిక) ఎంట్రీ ఇస్తుందిఇంతకీ ఈ నేరంతో ఆమెకు ఉన్న సంబంధం ఏంటి.? తనకు శిక్ష విధించాలని హైకోర్టును ఎందుకు కోరుతుంది..? ఈ కేసుని డీల్ చేస్తున్న సిటీ కమిషనర్ జయదేవ్కు వింధ్య చేసిన సాయం ఏంటి..? తప్పు చేసిన వారికి శిక్ష పడేలా వింధ్య ఎలాంటి సాహసం చేసింది..? తెలియాలంటే యుఫోరియా మూవీ చూడాల్సిందే.

# ఎన్ఆర్జీఎస్ పథకంలో రహదారుల దుస్థితి?

**చింతూరు (మనం న్యూస్ ) ఫిబ్రవరి 9:** పోలవరం జిల్లా చింతూరు సబ్డివిజన్ పరిధిలో ఎన్ఆర్జీఎస్ పథకం కింద చేపట్టిన రహదారి పనులు ఎక్కడికక్కడ అర్ధాంతరంగా నిలిచిపోయి, గ్రామీణ ప్రజల ప్రాణాలు తీసే రహదారులుగా మారుతున్నాయి. చింతూరు సబ్డివిజన్ పరిధిలోని అనేక గ్రామాలకు రవాణా సౌకర్యం అసంపూర్ణమైన రహదారుల కారణంగా అత్యవసర సమయాల్లో ప్రయాణించాలంటే చెప్పలేని వేదనతో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలు దీనికి ప్రధాన కారణం కాంట్రాక్టర్ల ధనదాహమే అని చెప్పక తప్పదు.(విటమిక్స్) రోడ్డు నిర్మాణంలో మొదటగా వేసే రాళ్లు, కంకర, మట్టి కలిపిన పొరను మాత్రమే పరచి వదిలేసిన రహదారులు వర్షం పడితే బురదగా మారి పెద్ద పెద్ద గోతులుగా ఏర్పడి నడిచే దారి కూడా లేకుండా అవటం సర్వసాధారణం ఇక ఎండ పడితే దుమ్ము రేగి వాహనదారులకు ఎన్నో ప్రమాదాలు జరిగి ఉదంతాలు కోకొల్లలు. మచ్చుకకు సర్వేల గ్రామం నుండి పేగ ఊరు వరకు రహదారిని చూస్తే అర్థమవుతుంది ఆ గ్రామ ప్రజలు అత్యవసర సమయంలో ఆ రహదారుల్లో ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది .బాలింతలు, గర్భిణీ మహిళలు, చిన్నపిల్లల తల్లులు ఆస్పత్రులకు వెళ్లాలంటే "బ్రతుకు జీవుడా" అంటూ దైవాన్ని తలుచుకోవడం తప్ప మరో మార్గం లేని దుస్థితి కనిపిస్తోంది. రోడ్డు పనులు పూర్తి చేయాల్సిన కాంట్రాక్టర్లు మాత్రం సగం పనులతోనే బిల్లులు చేసుకుని చేతులు దులుపుకుని కోట్లు గడిస్తున్నారు.

**మరి ఆ మిగిలిన పనులు ఎవరు చేయాలి?**
కాంట్రాక్టు ఇచ్చినప్పుడు అధికారులు కేవలం విటమిక్స్ పనులకే ఆదేశాలిచ్చారా? లేక (బి.టి ) తారు కూడా వేయాలని పనులు అప్ప గించారా? అన్నది అధికారులకే తెలియాలి .బాధాకరం ఏమిటంటే చింతూరు సబ "డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో కూడా ఇదే విధంగా బిల్లులు చేయించు కున్నారన్నది పెద్ద ఆరోపణగా మారింది. అసంపూర్ణంగా ఉన్న పనులను చూసీ చూడనట్లు వదిలేసి, అదే కాంట్రాక్టర్లకు మళ్లీ మళ్లీ పనులు అప్పగించడమే ఇక్కడ ప్రశ్నార్థకంగా మారింది.ఇవన్నీ అధికారుల కళ్లముందే జరుగుతున్నా పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఇంతకుముందు పరిపాలనకు అధికారులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐటిడిఏ భద్రాచలంలో ఉండేది మరి ఇప్పుడు పరిపాలన సులభతరం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలను చింతూరు కేంద్రంగానే ఏర్పాటు చేయటం ఈ ప్రాంత ప్రజలకు అదృష్టం కానీ మరి ఈ అధికారులు ఏం చేస్తున్నారు?, "పనులు ఎందుకు పూర్తి కాలేదు?" అని ప్రశ్నించే పరిస్థితి కనీసం కనిపించడం లేదు.సబ్డివిజన్ పరిధిలోని రహదారుల్లో సుమారు 70 శాతం పైగా రోడ్లు ఇప్పటికీ అసంపూర్ణంగానే ఉన్నాయన్నది వాస్తవం. పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకపోవడం, వారిని బ్లాక్లిస్ట్ చేయకుండా మౌనం వహించడం అధికారుల బాధ్యతాహీనతకు నిదర్శనంగా మారుతోంది. ఇది ఎవరిని నిందించడం కాదు.
ఈ ప్రాంత ప్రజలు కోరుకునేది ఒక్కటే సురక్షితమైన నడిచే దారులు, ప్రాణాలకు



భద్రత.ఇప్పటికైనా అధికారులు కళ్లుతెరిచి, సగం పనులు చేసిన కాంట్రాక్టర్లపై ఆంక్షలు విధించి,విటమిక్స్తో ఆపకుండా బి.టి తారు వేసి రహదారి పనులు పూర్తిచేయించే బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది.లేదంటే ప్రజల సహనం అసహనంగా మారి ఉద్యమాల బాట పట్టే పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది.ఈ అంశంపై అధికారులు స్పందిస్తారా?చర్యలు తీసుకుంటారా?లేదా మౌనమే కొనసాగు తుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# బాల్య వివాహాల ముక్తి భారత్ పై కాశీపురం, ముత్యాలమ్మ పాలెంలో అవగాహన కార్యక్రమం

**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మండలంలో కాశీపురం, ముత్యాలమ్మ పాలెం, గ్రామాలలో బాల్య వివాహ ముక్తి భారత్ పై అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాశీపురం అంగన్వాడి సెంటర్ -వన్, దేవరాపల్లి సెక్టార్ పరిధిలో చర్చి మత గురువులు, తల్లులు సమక్షంలో బాల్యవివాహాల దుష్పరిణామాలు చట్టపరమైన హక్కులపై సమగ్ర వివరణ ఇచ్చారు . బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాల అనర్ధాలపై టోల్ ఫ్రీ నెంబర్: 1098, 112, 181, 100 లపై అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎన్, కళ్యాణి, ఎం, రాములమ్మ,




అంగన్వాడి కార్యకర్తలు టి, సరోజిని, గాయత్రి , జిఎంఎస్ కె సంధ్య రాణి, చర్చి పాస్టర్లు పులివెలుగు ఎస్తేరు, బి సాల్మన్ రాజ్, డేవిడ్ రాజ్, కె, కుమారి, కె.లక్ష్మి, ఎస్,దేవి, డి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 26 మందికి నేత్ర శస్త్ర చికిత్సలు



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 9, మనం న్యూస్:**మండలంలోని కిల్లోగుడ, డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, అనిల్ నీరుకొండ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి 26 మందికి నేత్ర శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగిందని డుంబ్రిగుడ, కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు రాంబాబు, నజీబ్ విలేకరులకు తెలిపారు. డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 30 మంది వైద్య పరీక్షలు చేసుకోగా అందులో 11 మందిని ఎంపిక చేయడం జరిగిందని, అలాగే కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 40 మంది వైద్య పరీక్షలు చేసుకోగా 15 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరిని తగరపు వలస అనిల్ నీరుకొండ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు కొరకు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అంబిక రమణి, కుమార్ రత్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డుంబ్రిగుడలో ఘనంగా పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం:



**మనం ప్రతినిధి ఫిబ్రవరి 08:** డుంబ్రిగుడ, ఫిబ్రవరి 9, మనం న్యూస్: మండల కేంద్రంలోని ఎంపీపీ పాఠశాలలో పిఆర్టీయు ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పలరాజు ద్వారంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ సంఘం ద్వారా ఉపాధ్యాయులకు రెండేళ్ల అప్రెంటిస్ విధానం రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు తదితర సమస్యలపై కృషి చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 9, మనం న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం అన్నారు. సోమవారం అరకులోయ మండల కేంద్ర పరిధిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన వైసీపీ శ్రేణులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు భవిష్యత్తులో తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే 8లో

# గోద్రేజ్ ఆగ్రోవెట్ నుంచి కొత్త కీటక నాశిని టకాయ్ విడుదల

**శ్రీకాకుళం మనం న్యూస్ ఫిబ్రవరి:** భారత్‌లోని ప్రముఖ వైవిధ్యభరితమైన అగ్రి బిజినెస్ సంస్థలలో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), వరి పంట కోసం అభివృద్ధి చేసిన సరికొత్త కీటక నాశిని టకాయ్ ని విడుదల చేసింది. జపాన్‌కు చెందిన ఐఎస్‌కే సంస్థ అభివృద్ధి చేసిన సైక్లాప్రిన్ టెక్నాలజీతో రూపొందిన టకాయ్, వరిలోని ప్రధాన తెగుళ్లైన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగులపై సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనిని నాట్లు వేసిన 15 నుంచి 30 రోజుల తర్వాత ఒకసారి, మళ్లీ 40 నుంచి 60 రోజుల తర్వాత 160 మి.లీ మోతాదులో వాడితే, వరి పంటకు సుదీర్ఘ కాలం పాటు రక్షణ లభిస్తుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ ప్రతినిధి సునీల్ కటారియాచెప్పారు. మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ మరియు చెరకు పంటలలో కూడా టకాయ్ వినియోగానికి సంబంధించి లేబుల్ అనుమతులు పొందే ప్రక్రియలో కంపెనీ ఉందన్నారు .తీవ్రస్థాయిలో కాండం తొలిచే పురుగు ఆశించినప్పుడు 30 శాతం నుండి 40 శాతం వరకు దిగుబడి నష్టం వాటిల్లుతుందని, అదేవిధంగా ఆకు ముడత పురుగు ఉధృతి వల్ల 20 శాతం నుండి 30 శాతం వరకు దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఇవి తరచూ పంట ప్రారంభ మరియు మధ్య దశలలో దాడి చేస్తాయి, ఆ సమయంలో వీటిని గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టడం సవాలుతో కూడుకున్న పని. ఈ కారణాల వల్ల, భారత్ 150.18 మిలియన్ టన్నుల ఉత్పత్తితో ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా ఉన్నప్పటికీ, హెక్టారుకు సగటు దిగుబడి మాత్రం 2.9 టన్నుల వద్దే తక్కువగా ఉందన్నారు. ఇది ప్రపంచ అత్యుత్తమ దిగుబడి అయిన 5 టన్నులు/హెక్టారుతో పోలిస్తే చాలా తక్కువ అన్నారు.



"భారతీయ వరి రైతు విజయం అనేది సమర్థవంతమైన తెగుళ్ల నివారణపైనే ఆధారపడి ఉంటుంది. టకాయ్ ద్వారా మేము వరి రైతులకు తమ పంటలను తెగుళ్ల నుండి రక్షించుకునేలా చేయడమే కాకుండా, వేగవంతమైన నియంత్రణను, సుదీర్ఘ కాలం పాటు పని చేసే పరిష్కారాన్ని అందిస్తున్నాం అని, తద్వారా పంట ఆరోగ్యం మెరుగుపడుతుంది" అని తెలిపారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ వద్ద మా లక్ష్యం, మన రైతులు ఎదుర్కొంటున్న పర్యావరణ మరియు మార్కెట్ సవాళ్లను పరిష్కరించే పంట రక్షణ మార్గాలను అందించడం అని, టకాయ్ లాంచ్ మా వ్యూహానికి అనుగుణంగా ఉంది. మా పరిశోధన నైపుణ్యం, క్షేత్రస్థాయిలో మాకున్న పటిష్టమైన నెట్‌వర్క్ ద్వారా కీలకమైన పంటల విషయంలో మా పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తున్నాం అన్నారు. ఇది రైతులకు సాధికారతనివ్వడమే కాకుండా, వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తుంది" అని వివరించారు.

# ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అధికారుల నిర్లక్ష్యమే కారణం

## -పిట్ట వరప్రసాద్ తీవ్ర ఆగ్రహం

**గిరిజన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా**
**ఆశ్రమ పాఠశాలల్లో భోజన నాణ్యత పర్యవేక్షణ శూన్యం**
**బాధ్యులపై కఠిన చర్యలు కోరిన రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు**



**మారేడుమిల్లి మనం న్యూస్ (9 సోమవారం ):** పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం దేవరపల్లి గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురైన ఘటనపై రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు పిట్ట వరప్రసాద్ తీవ్రంగా విమర్శలు గుప్పించారు.ఏజెన్సీ ప్రాంతంలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని, అధికారుల నిర్లక్ష్యానికే ఇది నిదర్శనమని ఆయన విమర్శించారు. సోమవారం రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి విద్యార్థుల కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం దేవరపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ డైరెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఐటిడిఏ పీఓ స్మరణ్ రాజ్‌లతో కలిసి హాస్టల్‌లోని బాత్రూంలు, స్టోర్ రూమ్స్, భోజనశాలను పరిశీలించారు.గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో భోజన నాణ్యత పర్యవేక్షణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాదే రామచంద్రరావు, హ్యూమన్ రైట్స్ వాచ్ డైరెక్టర్ అక్కిస బాలు, జిల్లా నాయకులు దిమ్మల చక్రరావు, ఎస్.క్రాంతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత వారోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు**
**అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**



**పాడేరు మనం న్యూస్ ఫిబ్రవరి 9 :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ఐటీడీఏ ప్రోజెక్ట్ ఆఫీసర్ తిరుమణి శ్రీ పూజ సహాయ కలెక్టర్ కే సాకేత్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుండి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు.అలాగే ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాతు నాయుడు , డీఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, జిల్లా పౌర సరఫరాల అధికారి వి. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఉపాధి పై దాడి తగదు : బత్తిన మోహన్

**పార్వతిపురం మన్యం జిల్లా ఫిబ్రవరి 09 మనం న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గం మండల పరిధిలో గల గోపాలపురం గ్రామపంచాయితీలో బచావో సంగ్రహ్ కార్యక్రమాన్ని పార్వతీపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బత్తిన మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రతి పల్లెలో నిర్విరామంగా సాగుతుందని ఈ పథకం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని మార్చవలసిన అవసరము లేదని ఈ చట్టంలో మరో కొత్త చట్టం తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని పేదలు బతుకుతున్న ఉపాధి పై దాడి చేయడం హేయమైన చర్యా అని తెలిపారు ప్రతి గ్రామంలో పోరాటం చేసి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకుంటామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి పరిరక్షణ పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్వతిపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, పార్వతీపురం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొక్కాపు వెంకటరమణ, పట్ల సింగు రవికుమార్, పాలక రంజిత్ కుమార్ మరియు గ్రామ పంచాయతీ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు..

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

(8వపేజి తరువాయి)

నాయకులకు, కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన వైసిపి శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుండే స్థానిక సంస్థల ఎన్నికలకు పంచాయతీలలో మహిళలు ఇద్దరిని మరియు ఇద్దరు పురుష అభ్యర్థులను రెడీ చేసుకోవాలని దిశ నిర్దేశించారు. ఆయా ఎన్నికల పరిస్థితులను బట్టి, విజయ అవకాశాలను బట్టి అభ్యర్థులను పార్టీ నిర్ణయిస్తుందని అన్నారు .పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీ టీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, రాష్ట్ర, మండల గ్రామ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పసుపే బంగార మాయెనే

## కోట్లు కురిపిస్తున్న పసుపు వ్యాపారం .. కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు





**చోడవరం మనం ప్రతినిధి ఫిబ్రవరి08:** చోడవరం కేంద్రంగా బెంగళూరుకు చెందిన బిజ్ కవరీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వ హిస్తున్న పసుపు వ్యాపారం కోట్లు కురిపిస్తోంది. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో షెడ్‌లు అద్దెకు తీసుకొని పసుపుకొమ్ములు గ్రేడింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్నారు. తగరపువలస, నర్సీపట్నం, చోడవరం కేంద్రా లుగా ఏజెన్సీ ప్రాంతాల నుండి మధ్యవర్తులు, వ్యాపారులు, రైతుల నుండి సేకరించిన పసుపు కొమ్ములను గ్రేడింగ్ చేసి, దేశ విదేశాలకు ఎగుమతులు చేస్తున్నట్లు కంపెనీ హెడ్ దీపక్ తెలియజేశారు. పసుపు కొమ్ములుగాను, దుంప పసుపు వివిధ రకాలుగా గ్రేడింగ్ చేస్తామన్నారు. గ్రేడింగ్ చేసిన దుంప పసుపు, కొమ్ములను తమిళనాడు, కేరళ, దుబాయ్ తదితర దేశ విదేశాలకు, సుమారు రూ.30 కోట్లుకు పైగా టర్నోవర్ తో బెంగళూరులో గల కంపెనీ ప్రధాన కార్యాలయం నుండి ఎగుమతులు జరుపు తున్నట్లు తెలిపారు. పసుపు గ్రేడింగ్ ప్లాంట్‌తో మహిళలకు, కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకా శాలను కల్పి స్తున్నామన్నారు. అత్యధిక వ్యాధి నిరోధక శక్తి కలిగిన దుంప పసుపు మం దులు, కాస్మెటిక్స్ తయారీలో ఎక్కువగా వినియోగిస్తుంటారు. కాసులు కురిపిస్తున్న పసుపు తదితర ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలపై రైతాంగం దృష్టి పెడితే మెరుగైన ఫలితాలు ఉంటాయని వ్యవ సాయ అధికారులు చెబుతున్నారు.

# పోచవరం గ్రామంలో పాటల పోటీలు

(7వపేజి తరువాయి)

వ్యక్తిగత ఆనందాన్ని గ్రామ అభివృద్ధిని విద్యార్థులు ఉత్సాహం కోసం ఉపయోగించడం చాలా గొప్ప విషయం కళ్యాణ్ సుమిత్ర చేసిన ఈ ప్రయత్నం అభినందనీయం ఇలాంటి కార్యక్రమాలు పిల్లలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని అలాగే కళ్యాణ్ సుమిత్ర దంపతులు ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ బోధన కార్యక్ర మాన్ని కూడా ఏర్పాటు చేసి ఆనందాన్ని అందరితో పంచు కున్నారు పెళ్లిరోజు వ్యక్తిగత సంతోషాన్ని సామాజిక సేవగా మార్చడం అందరికీ ఆదర్శ నీయంగా నిలిచిందని గ్రావ ఎస్తులు అభినందించారు.

# గోద్రేజ్ ఆగ్రోవెట్ నుంచి కొత్త కీటక నాశిని టకాయ్ విడుదల




**విశాఖ మనం న్యూస్ :** భారత్‌లోని ప్రముఖ వైవిధ్యభరితమైన అగ్రి బిజినెస్ సంస్థలలో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), వరి పంట కోసం అభివృద్ధి చేసిన సరికొత్త కీటక నాశిని టకాయ్ ని విడుదల చేసింది. జపాన్‌కు చెందిన ఐఎస్‌కే సంస్థ అభివృద్ధి చేసిన సైక్లాప్రిన్ టెక్నాలజీతో రూపొందిన టకాయ్, వరిలోని ప్రధాన తెగుళ్లైన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగులపై సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనిని నాట్లు వేసిన 15 నుంచి 30 రోజుల తర్వాత ఒకసారి, మళ్లీ 40 నుంచి 60 రోజుల తర్వాత 160 మి.లీ మోతాదులో వాడితే, వరి పంటకు సుదీర్ఘ కాలం పాటు రక్షణ లభిస్తుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ ప్రతినిధి సునీల్ కటారియాచెప్పారు. మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ మరియు చెరకు పంటలలో కూడా టకాయ్ వినియోగానికి సంబంధించి లేబుల్ అనుమతులు పొందే ప్రక్రియలో కంపెనీ ఉందన్నారు.తీవ్రస్థాయిలో కాండం తొలిచే పురుగు ఆశించినప్పుడు 30 శాతం నుండి 40 శాతం వరకు దిగుబడి నష్టం వాటిల్లుతుందని, అదేవిధంగా ఆకు ముడత పురుగు ఉధృతి వల్ల 20 శాతం నుండి 30 శాతం వరకు దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఇవి తరచూ పంట ప్రారంభ మరియు మధ్య దశలలో దాడి చేస్తాయి, ఆ సమయంలో వీటిని గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టడం సవాలుతో కూడుకున్న పని. ఈ కారణాల వల్ల, భారత్ 150.18 మిలియన్ టన్నుల ఉత్పత్తితో ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా ఉన్నప్పటికీ, హెక్టారుకు సగటు దిగుబడి మాత్రం 2.9 టన్నుల వద్దే తక్కువగా ఉందన్నారు. ఇది ప్రపంచ అత్యుత్తమ దిగుబడి అయిన 5 టన్నులు/హెక్టారుతో పోలిస్తే చాలా తక్కువ అన్నారు. "భారతీయ వరి రైతు విజయం అనేది సమర్థవంతమైన తెగుళ్ల నివారణపైనే ఆధారపడి ఉంటుంది. టకాయ్ ద్వారా మేము వరి రైతులకు తమ పంటలను తెగుళ్ల నుండి రక్షించుకునేలా చేయడమే కాకుండా, వేగవంతమైన నియంత్రణను, సుదీర్ఘ కాలం పాటు పని చేసే పరిష్కారాన్ని అందిస్తున్నాం అని, తద్వారా పంట ఆరోగ్యం మెరుగుపడుతుంది" అని తెలిపారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ వద్ద మా లక్ష్యం, మన రైతులు ఎదుర్కొంటున్న పర్యావరణ మరియు మార్కెట్ సవాళ్లను పరిష్కరించే పంట రక్షణ మార్గాలను అందించడం అని, టకాయ్ లాంచ్ మా వ్యూహానికి అనుగుణంగా ఉంది. మా పరిశోధన నైపుణ్యం, క్షేత్రస్థాయిలో మాకున్న పటిష్టమైన నెట్‌వర్క్ ద్వారా కీలకమైన పంటల విషయంలో మా పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తున్నాం అన్నారు. ఇది రైతులకు సాధికారతనివ్వడమే కాకుండా, వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తుంది" అని వివరించారు.

# బాల్యవివాహాలపై అవగాహన

**ముంచంగి పుట్టు మనం ప్రతినిధి:** ముంచింగిపుట్టు మండలం వన గుమ్మ పంచాయతీ, వన గుమ్మ గ్రామం అంగనవాడి కేంద్రంలో, అంగనవాడి కార్యకర్త, ఎం సూరమ్మ అధ్వారంలో బాల్య వివాహం నిర్మూలన 2006 చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపిటిసి వారియులు, ఈ కార్యక్రమానికి మాట్లాడుతూ బాల్య వివాహం నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వివాహ సమాయంలో వరుడి వయసు కనీసం, 21 సంవత్సరాలు ఉండాలి, వధువు వయస్సు 18 సంవత్సరాలు నిండిన ఉండాలి వీరిలో వయసు ఏ ఒక్కరినైనా పైన పేర్కొన్న కంటే తక్కువ వయస్సు లో పెళ్లి అయి ఉంటే అది బాల్య వివాహం అని పరిగణిస్తారు, ఒకవేళ 21 ఏళ్ల నిండిన వ్యక్తి ఒకవేళ పెళ్లి చేసుకుంటే తనకు రెండు ఏళ్లు జైలు శిక్ష 2 లక్షలు జరిమానా బాల్య వివాహము నాకు తిరిగి వివాహము అయ్యే వరకు పురుషుడు చెల్లించాలి ఈ వ్యక్తి మైనర్ అయితే అతని తలి తండ్రులు చెల్లించాలి, ఇలాంటి వివాహాన్ని ప్రోత్సహిన వారు కూడా నేరస్తులు అవుతారు, ఈ బాల్య వివాహం సమయంలో బాల్య వివాహం చేసుకుంటే తనకు తర్వాతే పెళ్లి కోవాలని స్త్రీలు కూడా ఆరోగ్యంగా ఉంటారు. ఈ కార్యక్రమానికి ఆశా వర్కర్ ఎం సువర్ణ, సచి వాలయం విఆర్ఓ మేడం, విజయ లక్ష్మి, కిశోర బాలికలు, గ్రామ పెద్దలు, డ్వాక్రా సంఘం, వివో ప్రెసిడెంట్ జికమల పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**మరొకనికి తీవ్ర గాయాలు**
**బైకు ని ఢీకొట్టిన అమూల్ డెయిరీ పాల వ్యాన్**
**రోడ్డుపై బేటాయించి బంధువుల ఆందోళన**







**అచ్యుతాపురం-మనం న్యూస్ ఫిబ్రవరి 9:** అచ్యుతాపురం-పూడిమడక రోడ్డులో కోనెంపాలెం వద్ద గల అమూల్ డెయిరీ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాణాలతో పోరాడుతున్నాడు. సీఐ చంద్రశేఖర్‌తో పాటు స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని ఎర్రవరం గ్రామానికి చెందిన అప్పికొండ సాయి (26), రావాడ శ్రీను బ్రాండిక్స్ ఆవరణలో గల టీజే కర్మాగారంలో పనిచేస్తున్నారు. వీరిరువురూ ఆదివారం బి-షిఫ్ట్‌కు వెళ్లారు. రాత్రి 10 గంటలకు విదులు ముగిసేలా ఉండగా, ఎర్రవరంలో స్నేహితుడి పుట్టినరోజు వేడుకలు ఉండటంతో గంట ముందు కర్మాగారం ప్రతినిధి నుంచి అనుమతి తీసుకుని బైక్‌పై ఎర్రవరం వస్తుండగా, అమూల్ డెయిరీ వద్ద పాలవ్యాన్ వీరిని బలంగా ఢీకొంది. సాయి బైక్ నడుపుతూ, శ్రీను వెనక కూర్చున్నాడు.డెయిరీ వద్ద ఎడమవైపు నుంచి పాలక్యానులతో వస్తున్న వ్యాన్ కుడివైపుకు ఒకేసారి మలుపు తిప్పాడని, అదే సమయంలో కర్మాగారం నుంచి వస్తున్న బైక్‌ని బలంగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ వెంకటరావు సంఘటనా స్థలానికి చేరుకుని, తీవ్రంగా గాయపడిన శ్రీనును 108లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర రక్తస్రావంతో సాయిని స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా, పరిస్థితి విషమించి అనకాపల్లి వెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు.అమూల్ డెయిరీ వద్ద ఎర్రవరం గ్రామస్థుల ఆందోళన: పాలవ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంవల్లే తమ గ్రామానికి చెందిన సాయి మృతి చెందగా, శ్రీను ప్రాణాలతో పోరాడుతున్నాడని ఎర్రవరం గ్రామస్థులు ఆదివారం రాత్రి నుంచి డెయిరీ వద్ద ఆందోళనకు దిగారు. మృతుడు సాయి తండ్రి చనిపోవడంతో తల్లి పద్మ, చెల్లిని ఒక్కడే పోషిస్తున్నాడు. "భర్త చనిపోయాడు, కొడుకు రోడ్డు ప్రమాదంలో పోయాడు.. మేము రోడ్డున పడ్డాము" అని పద్మ కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. శ్రీనుకు భార్య, ఒక కుమార్తె ఉండగా, భార్య గర్భవతి కావడంతో కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

# జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ




**అల్లూరి జిల్లా పాడేరు మనం న్యూస్ ఫిబ్రవరి 9 :** కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ, మై భారత్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో తేదీ 7.2.2026 శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు వ్యాలీలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడల పోటీలకు గాను వాలీబాల్ (పురుషులు) ప్రథమ బహుమతి ని అలాగే బాలికల విభాగంలో ప్రథమ బహుమతిని గెలుపొందారు. అలాగే షాట్ పుట్ లో కూడా ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుపొందారని ఫిజికల్ డైరెక్టర్ కె ప్రసాద్ నాయుడు తెలిపారు.జిల్లాస్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్ ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా మోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# మైనింగ్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలి?

**మా పూర్తి అంగీకారంతోనే జైపూరి మైనింగ్ తవ్వకాలు**
**వారి యొక్క లబ్ధి కోసమే ఈ వార్తల చేష్టాలు**




**అనంతగిరి పిబ్రవరి 9మనం న్యూస్:** మండలంలో వాలసి పంచాయితీ తుంబుర్తి, కరకవలస రాలవలస పరిధిలో ఉన్న కాల్ సైట్ మైనింగ్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలని గ్రామ ప్రజలకు ఉపాధి లేక మైదాన ప్రాంతాలకు వెళ్లి ఉపాధి చేసుకుంటున్నాము మైనింగ్ కార్యకలాపాల వలన గ్రామ ప్రజలకు ఉపాధి లభిస్తుందని గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని మా నిర్ణయం ప్రకారమే జై పూరి మైనింగ్ కు పూర్తి సమ్మతి, అంగీకారంతోనే పనులు ప్రారంభించామని పత్రిక విలేకరులకు తెలిపారు ఏపిఎండిసికి చెందిన కాల్ సైట్ మైన్స్ రైజింగ్ కాంట్రాక్టర్ అలాగే ఎగుమతులు దిగుమతులు అగ్రిమెంట్ వారితో ఇప్పటికే రొబ్బా శంకర్ అలాగే దురియ రుక్మిణి వారికి మంజూరై ఉండగా ఆ మైన్స్ కార్యకలాపాలను జైపూరి మైన్స్ అండ్ మినరల్స్ వారు పనులు నిర్వహించుటకు మాకు ఎటువంటి అభ్యంతరం లేవని గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకొని మైనింగ్ పనుల వలన గ్రామ ప్రజలకు ఉపాధి లభిస్తుంది అయితే దీనిపై కొందరు అసత్య ప్రచారాలు చేస్తూ బురద జల్లుతున్నారని వారి యొక్క సొంత లాభం కోసం అవస్తావాలు వ్రాస్తున్నారని ఇలాంటి వార్తలు ప్రచురింప చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని మేము స్పష్టంగా హెచ్చరి స్తున్నాము సంబంధిత అధి కారులు అలాగే పత్రిక మిత్రులు వాస్తవాలను మాత్రమే పరిగణలోకి తీసుకొని గ్రామస్తుల స్పష్టమైన సమితిని గౌరవించ వలసిందిగా కరాకండిగా ఖండించి ఉన్నాము ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేరంగి ధర్మన్న గురుమూర్తి మాజీ వైస్ సర్పంచ్ బుద్ధపు పండన్న లేగలి సుందర్రావు గ్రామస్తులు పెద్దలు జర్నీ పండన్న పెండేలి సోమన్న మోసూరు సోమన్న చంపి లచ్చన్న బాలరాజు కామరాజు వెంకట స్వామి వార్డు మెంబర్లు సాంబే లచ్చన్న శిల్ప సుబ్బు కేరాంగి రామ్మూర్తి తీరని సత్యారావు అనేక మంది తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి -ఎంపిడివో సీతామహాలక్ష్మి

చింతపల్లి ఫిబ్రవరి 9 మనంన్యూస్:మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్నారు. గిరికిరణం అగ్రో ఫారెస్టు ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ తాపులు వెంకటరమణ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం మడిగుంట గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ అనూష దేవి, ఎంపీడీవో సీతామహాలక్ష్మి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు నైపుణ్యం సాధించి స్వయం ఉపాధి పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఆధునిక దుస్తులు కుట్టే వారికి ప్రస్తుతం మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ సందర్భంగా మొత్తం 50 కుట్టు మిషన్లను మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి, మాజీ సర్పంచ్ బోయిన సత్యనారాయణ, పీసా కమిటీ మండల కన్వీనర్ సరమండ నాగరాజులు పాల్గొని ప్రసంగించారు. అలాగే గిరికిరణం



డైరెక్టర్ రత్నం, కోఆర్డినేటర్లు శ్యామల, హరిప్రియ, శిక్షకులు యువగీత, నాగలక్ష్మి, రత్నం తదితరులు, అధిక సంఖ్యలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హృద్రోగంకు గురైన వారికి సి.పి.ఆర్.తో పునర్జన్మను అందించవచ్చు

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి**
సుఖీభవ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసు సిబ్బందిని సి.పి.ఆర్. లో సుశిక్షులను చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిబ్రవరి 9న శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – సమాజానికి మెరుగైన సేవలందించేందుకు పోలీసు సిబ్బందిని సి.పి.ఆర్. నిర్వహించుటలో సుశిక్షులను చేసేందుకు సుఖీభవ ఆసుపత్రి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఏదైనా రహదారి ప్రమాదం లేదా మరేదో సంఘటన జరిగినట్లుగా సమాచారం అందిన వెంటనే ఫ్రంట్ లైను వారియర్ సంఘటనా స్థలానికి చేరేది పోలీసులేనన్నారు. సంఘటనా స్థలంలో గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న వారికి అవసరాన్ని బట్టి గోల్డెన్ అవర్స్ లో సి.పి.ఆర్. చేస్తే, వారికి పునర్జన్మ అందించిన వారమవుతామన్నారు. అయితే, సి.పి.ఆర్. ఎప్పుడు, ఎలా, ఎంతసేపు నిర్వహించాలన్న విషయాలపై తప్పనిసరిగా పూర్తి అవగాహన ఉండాలన్నారు. వైద్యులు సూచించిన పద్ధతిలో సి.పి.ఆర్. నిర్వహిస్తే, సత్ఫలితాలిస్తుందన్నారు. రెగ్యులర్ జీవితంలో మన బంధువులు లేదా చుట్టు ప్రక్కల వారికి లేదా అపస్మారక స్థితిలో ఉన్న వారికి అవసరమైన సందర్భాల్లో సి.పి.ఆర్. నిర్వహించే విధానం పట్ల పోలీసు సిబ్బందిని సుశిక్షులను చేసేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. సుఖీభవ ఆసుపత్రి వైద్యులు డా॥ పి.ఎస్.వి.రామారావు మాట్లాడుతూ– ఏ పరిస్థితుల్లో సి.పి.ఆర్. అందించాలన్న విషయం పట్ల అవగాహన



అవసరమన్నారు. గుండె నుండి రక్త ప్రసరణ ఆగిపోయి నపుడు గుండె కొట్టుకోవడం ఆగిపోతుందని, కార్డియక్ అరెస్టును గుర్తించి, సకాలంలో స్పందించి సి.పి.ఆర్. చేస్తే, తిరిగి గుండెపని చేస్తుందని, తద్వారా మనిషి ప్రాణాలను నిలపవచ్చునన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుఖీభవ ఆసుపత్రి వైద్యులు డా పి.ఎస్.వి.రామారావు రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, సుఖీభవ ఆసుపత్రి టెక్నికల్ సిబ్బంది, మార్కెటింగు ఎగ్జిక్యూటివ్ సత్తిబాబు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫైరింగు సాధనలో ఒత్తిడిని జయించి కేంద్రీకృత లక్ష్యాన్ని సాధించాలి

## పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,

శ్రీకాకుళం జిల్లా మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి : జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులకు,ఆర్మ్డ్ సిబ్బందికి వార్షిక ఫైరింగు ప్రాక్టీసును నెల్లిమర్ల మండలం సారిపల్లి వద్దగల జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరై, అధికారుల ఫైరింగు ప్రాక్టీసును పర్యవేక్షించి, ఫైరింగు ప్రాక్టీసులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూపోలీసు అధికారుల ఫైరింగు నైపుణ్యం మెరుగుపర్చేందుకు ప్రతీ ఏడాది ఫైరింగు ప్రాక్టీసు నిర్వహించడన్నది ఒక సాధారణ ప్రక్రియ అని అన్నారు. శిక్షణలో భాగంగా ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేస్తూ, ఫైరింగ్ రేంజ్‌లో పాటించాల్సిన క్రమశిక్షణ, ఏకాగ్రత మరియు గురి తప్పని లక్ష్య ఛేదనపై కీలక సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు అధికారులు సమయస్ఫూర్తితో వ్యవహరించి, రక్షణ చర్యలు చేపట్టడంలో ఫైరింగు ప్రాక్టీసు ఎంతగానో ఉపయోగం ఉంటుందన్నారు. ఆయుధాల నిర్వహణలో పరిజ్ఞానం మెరుగుపర్చుకోవడం, శారీరక, మానసిక






సమతౌల్యం సాధించడం, ఒత్తిడిలో కూడా సరిగ్గా లక్ష్యాన్ని ఛేధించడం నియంత్రణలో ఉండేలా ప్రాక్టీసు అవసరమని, ప్రతి బుల్లెట్ కచ్చితమైన లక్ష్యాన్ని ఛేధించినప్పుడే పోలీసు బలగాల సామర్థ్యం ప్రతిబింబిస్తుందని, ఆధునిక ఆయుధ సంపత్తిపై పట్టు సాధించడం ద్వారా ఆత్మవిశ్వాసంతో విధులను నిర్వర్తించవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియను క్రమం తప్పకుండా నిర్వహించడం వలన పోలీసు అధికారులు ఆయుధాలను సమర్ధవంతంగా వినియోగించే నైపుణ్యం మెరుగుపడుతుందన్నారు. అనంతరం, జిల్లా ఎస్పీ పిస్టల్, గ్లాక్ పిస్టల్ మరియు ఎంపి5 వంటి అధునాతన ఆయుధాలతో ఫైరింగు ప్రాక్టీసు చేసి, ఇతర పోలీసు అధికారులు పిస్టల్, ఏఆర్ బలగాలు ఏకే, ఎస్ ఎల్ ఆర్ ల ఆయుదాలతో చేసిన ఫైరింగు ప్రాక్టీసును జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు. వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరచుకోవడం ద్వారానే జిల్లా పోలీసు శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లగలమని ఆయన ఆకాంక్షించారు. ఈ ఫైరింగు ప్రాక్టీసులో ఎస్పీ తో పాటుగా అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఆర్ఐ లు నాయుడు,రాంబాబు, పలువురు సిఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు ఏఆర్ బలగాలు పాల్గొని ఫైరింగ్ సాధన చేసారు.

# టౌన్ ప్లానింగ్ అలసత్వంపై జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి

**ప్రజా సమస్యల పట్ల స్పందించే తీరు మారకపోతే చర్యలు తప్పవు**
**పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిక**
**రెవెన్యూ క్లినిక్ కు 94, సాధారణ పీజీఆర్ఎస్ కు 289 వినతుల సమర్పణ**



**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 09:**ప్రజా వినతుల పరిష్కారంలో, స్పందించే తీరులో టౌన్ ప్లానింగ్ విభాగం అనుసరిస్తున్న విధానాలను, అలసత్వాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తీవ్రంగా తప్పుబట్టారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రజా వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టం చేశారు. పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించిన వినతులు నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడంలో లోపాలు ఉన్నాయని, టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారులు, సిబ్బంది తమ పనితీరును తక్షణమే మెరుగుపరచుకోవాలని సూచించారు. 25 శాతం కంటే ఎక్కువ పెండింగ్ ఉన్న అధికారులకు మెమోలు జారీ చేయాలని, ప్రజా వినతుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించిన టీపీవో--6కు ఛార్జ్ మెమో ఇవ్వాలని పీజీఆరెస్ నోడల్ అధికారిని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరును ఒక నెల పాటు సూక్ష్మంగా పరిశీలిస్తానని, ఆ లోపు తీరు మారకపోతే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పీజీఆర్ఎస్ వినతులు ఎస్.ఎల్.ఎ (సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్) టైమ్‌లైన్‌ను దాటకూడదని, జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండానే క్షేత్రస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం చూపే విధంగా అధికారులు పనిచేయాలని, ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రజా వినతుల పరిష్కారంలో ప్రొసీజరల్ లాప్స్ లేకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. సరైన విధంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇన్‌చార్జి డీఆర్వో సత్తిబాబు, అడిషనల్ కమిషనర్ సత్యవేణి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు వివిధ సమస్యలపై 383 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ అంశాలకు సంబంధించి 94 ఉండగా, జీవీఎంసీకి చెందినవి 106, పోలీసు శాఖవి 25, ఇతర శాఖలకు చెందినవి 158 ఉన్నాయి. వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# పాకలపాడు యువతకు సతీష్ ఆదర్శం



**గొలుగొండ ఫిబ్రవరి 9మనం న్యూస్:** గొలుగొండ మండలం పాకలపాడు గ్రామానికి చెందిన దుంగల సతీష్ గ్రూప్--2 ఫలితాల్లో విజయం సాధించి ఏపీ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నర్సీపట్నంలోని తన క్యాంప్ కార్యాలయంలో సతీష్‌ను ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి రాష్ట్రస్థాయిలో ఉద్యోగం సాధించడం హర్షణీయమని పేర్కొన్నారు.. సతీష్‌ను ఆదర్శంగా తీసుకుని యువత ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు

# స్థానిక పత్రికలకు వెరిఫికేషన్ వేధింపులు నిలిపివేయాలి

## - పిజిఆర్ఎస్ లో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఫిర్యాదు



**విశాఖపట్నంమనం న్యూస్ ఫిబ్రవరి 9:** సర్కులేషన్ 5వేలు దాటిన స్థానిక పత్రికలను సర్కులేషన్ వెరిఫికేషన్ (పరిశీలన)చేస్తామంటూ సమాచార , పౌర సంబంధాల శాఖ అధికారుల వేధింపులను నిలుపుదల చేయాలని సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ )లో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ళ విద్యాధరిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గతసారి ,అంతకుముందు వెరిఫికేషన్ చేశారని మళ్లీ వెరిఫికేషన్ అవసరం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ లాంటి వెరిఫికేషన్ లేకుండానే ప్రెస్ అక్రిడి టేషన్లు జారీ చేస్తున్నారని జాయింట్ కలెక్టర్ కి తెలిపారు. వెరిఫికేషన్ అనివార్యం అనుకుంటే అన్ని కేటగిరీల పత్రికలకు చేయాలి తప్ప కేవలం స్థానిక పత్రికలను టార్గెట్ చేయటం సబువు కాదన్నారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీకి సమాచార శాఖ అధికారులు తప్పుడు సమాచారం ఇస్తూ సమగ్రంగా చర్చించకుండా ఇలాంటి నిర్ణయాలు తగవన్నారు. తొలి సమావేశంలో పలు స్థానిక దినపత్రికలకు కొన్ని రెన్యువల్ అక్రిడేషన్లు కూడా నిలుపుదల చేశారన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ కలెక్టర్ దృష్టిలో ఉంచుతామని సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు .లిరాష్ట్ర బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి రూ.200 కోట్లు కేటాయించాలి. ఈనెల 11 నుండి జరగబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జర్నలిస్టుల సమస్యలపై చర్చించాలని వారి సంక్షేమానికి రూ.200 కోట్లు నిధులు కేటాయించాలని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మరో వినతి పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపే నిమిత్తం ప్రజా వ్యాధుల పరిష్కార వేదికలో అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టో హామీ వరకు జర్నలిస్టులకు 4 సెంట్ల చొప్పున ఉచితంగా ఇళ్ల స్థలాలు, ఇతర రాష్ట్రలలో మాదిరిగా 10వేల పింఛన్ సదుపాయం, నాన్ ఎం ప్యానల్ పత్రికలకు, 10వేల లోపు సర్కులేషన్ కలిగిన ఎంప్యానల్డ్ దినపత్రికలకు ప్రెస్ అక్రిడేషన్ల పెంపు, జర్నలిస్టులపై దాడుల నివారణకు అటాక్స్ కమిటీలు ఏర్పాటు, ప్రమాద బీమా రూ 10 లక్షల పెంచి అమలు తదితర సమస్యలను వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వానికి పంపుతామని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టు బాలభాను, అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్, ఆర్ .అబ్బాస్, ఎం.శ్రీహరి, ఎన్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# కుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోండి

## కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ తంగుడు సంతోష్



**విశాఖపట్నం ఫిబ్రవరి 09 మనం న్యూస్ :** విశాఖపట్నం జిల్లాలో నివసిస్తున్న ప్రతి కళింగ కోమటి (కళింగ వైశ్య) కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా తమ పరిధిలోని సచివాలయాల్లో కుల ధ్రువీకరణ పత్రం బిసిడి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ తంగుడు సంతోష్ కోరారు. సోమవారం విశాఖలోని అభయ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సామాజిక వర్గానికి ఎదురవుతున్న బిసి డి సర్టిఫికేట్ల సమస్యను ఇప్పటికే కేంద్ర మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని తెలిపారు.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు , విశాఖ ఎంపీ శ్రీ శ్రీ భరత్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అందరి సమన్వయంతో కళింగ వైశ్యులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఈ సామాజిక వర్గాన్ని బీసీ జాబితాలో చేర్చినప్పటికీ, ఇతర జిల్లాల్లో మైగ్రేషన్ సర్టిఫికేట్ నిబంధనల వల్ల సర్టిఫికెట్ల జారీలో ఆటంకాలు కలుగుతున్నాయని, ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరళతరం చేస్తామని వివరించారు. విశాఖపట్నంలో నివసించే కళింగ వైశ్యులు ప్రతి ఒక్కరూ ఆలస్యం చేయకుండా వెంటనే తమ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తన సెల్ నెంబర్‌కు 7416938741 కాల్ చేసి తెలియజేస్తే తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తంగుడు సంతోష్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# డంపింగ్ యార్డ్ తక్షణమే తరలించాలి

## గంగవరం పోర్టు పాల్యూషన్ నివారించాలని, మహాధర్నా



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** 76వ వార్డు లో రామచంద్ర నగర్ గ్రామానికి ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డ్ ను తక్షణమే వేరే చోటికి తరలించాలని 16 గ్రామాల ప్రజలు అందరు కలిసి డంపింగ్ యార్డ్ గేట్ దగ్గర మహాధర్న నిర్వహించారు. డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాను ఉద్దేశించి, వార్డ్ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు వైసీపీ,నాయకులు, తిప్పల దేవన్ రెడ్డి , సిపిఎం నాయకులు రాంబాబు, 76వ వార్డు వైసిపి అధ్యక్షులు మంత్రి శంకర్ నారాయణ మాట్లాడుతూ.ఈ డంపింగ్ యార్డ్ దుర్వాసన వలన డంపింగ్ యార్డ్ ప్రాంతానికి ఆనుకొని ఉన్న సుమారు పదహారు గ్రామాలు ప్రజలు తీవ్ర అనారోగ్యాలతో గురవుతున్నారు అయినప్పటికీ అధికారుల్లో చలనం లేదు. డంపింగ్ యార్డ్ ను తక్షణమే వేరే చోటికి తరలించాలి లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి అధికారులు,ప్రజా ప్రతినిధులు గురికాక తప్పదన్నారు. ఒక ప్రక్కన డంపింగ్ యార్డ్ దుర్వాసన రెండవ పక్కన గంగవరం పోర్టు పొల్యూషన్తో ఈ ప్రాంత ప్రజలు చస్తూ బ్రతుకుతూ ఉన్నారు ఇది కాక వీరికి పుండు మీద కారం జల్లి నట్టుగా రాంకీ నుండి వచ్చిన వేస్టేజ్ కెమికల్ కూడా ఈ గడ్డ ప్రాంతంలోనే వేసి విపరీతం లేని దుర్వాసనతో ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పోలీసు వారు చర్యలు తీసుకొని రామ్కీ నుండి ఎవరైతే వ్యర్ధపదార్థాలను ఈ విషవాయువును ఈ గడ్డలో కలుపుతున్నారో ఆ వాహనాలను సీజ్ చేసి వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దానిమీద కూడా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో, 16 గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు వి నారాయణరావు డి రమణ,నాయుడు ఏం కే మూర్తి,సతీషు అప్పలరాజు, జోష్ ని, లక్ష్మి ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ సమ్మెను విజయవంతం చేయాలి

## అంగన్వాడీ టీచర్ కరపత్రాల పంపిణీ



**హుకుంపేట మనం ప్రతినిధి ఫిబ్రవరి : 09 :** ఫిబ్రవరి 12న నిర్వహించనున్న జాతీయ సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం హుకుంపేట మండల కేంద్రంలోని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు కరపత్రాలు పంచుతూ సమ్మె ప్రచార కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ఆయన కోరారు.అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లను కార్మికులుగా గుర్తించి ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలన్నారు. మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని, గిరిజన ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హైడ్రో పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన జీఓలు, ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణారావు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. పుణ్యవతి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వి. లక్ష్మణ్, మండల కమిటీ సభ్యుడు కె. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



**అచ్యుతాపురం-మనం న్యూస్ ఫిబ్రవరి 9:** ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు గారు, నియోజవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేయాలని, స్థానిక సంస్థలలో ఎన్నికలలో గెలిపే ధ్యేయంగా కలిసిమెలిసి పనిచేయాలని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం చేస్తున్న మంచి పనులను ప్రజల వద్దకు వెళ్లి వివరించాలని, తిరుమల తిరుపతి దేవస్థానాన్ని మరియు హిందూ ధర్మాన్ని వైసిపి పార్టీ ప్రతి విషయాన్ని నాశనం చేయాలని చూస్తుందని, ఈ కల్తీ నెయ్యి విషయాన్నీ ప్రజల వద్దకు తీసుకెళ్లి వైసీపీ చేస్తున్న అరాచకలను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిలా తులసిరామ్, లాలం భరత్, పెంటకోట విజయ్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి శివన్నారాయణ మూర్తి, గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు తదితరులు పాల్గొన్నారు.